Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
ప్రజా TV PRAJA TELEVISION The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి
8309979541
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 165 | హైదరాబాద్ | శుక్రవారం 08 మే 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-
Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

# సమాధానం చెప్పలేకే దాడులు

## ఎమ్మెల్యే గంగుల క్యాంపు కార్యాలయంపై, ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై దాడి హేయం

### బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు



సమాధానం చెప్పలేకనే కరీంనగర్‌లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయంపై, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ అనుచరులు దాడులకు తెగబడ్డారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇది హేయమైన చర్య అని, దాడి జరిగిన వెంటనే ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డితో మాట్లాడినట్టు గురువారం ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

**హైదరాబాద్, మే 07 (ప్రజాతీర్పు)**

పట్టపగలు గుండాల మాదిరిగా క్యాంపు కార్యాలయంలోకి ప్రవేశించి వాహనాలను, ఆఫీసును ధ్వంసం చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. కళ్లముందే ఇంత అరాచకం సృష్టిస్తు న్నా పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తూ చో ద్యం చూడటం సిగ్గుచేటన్నారు. సీఎం రేవంత్‌కు బీ–టీంగా మారిన బండి సంజయ్.. బీఆర్‌ఎస్ నేతలు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే పిరికిపంద చర్యలకు ఉసిగొలుపుతున్నాడని మండిపడ్డారు. ముఖ్యమంత్రి వైఫల్యాన్ని కప్పిపుచ్చేందుకు కుప్పిగంతులు వేయడం తప్ప కరీంనగర్ ప్రజలకు బండి సంజయ్ చేసిందేమీ లేదని ఎద్దేవాచేశారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉండి తన

- మిగతా 2వ పేజీలో



## కర్షకుల గుండెలు ఆగిపోతున్నా కనికరం లేదా?

### మాజీ మంత్రి హరీశ్‌రావు

**చౌటుప్పల్, కోదాడ, మే 07 (ప్రజాతీర్పు)**

"కాంగ్రెస్ పాలనలో రైతులకు యూరియా, సాగునీరు, విద్యుత్తు, రైతుబంధు అందడం లేదు. చివరకు పండించిన ధాన్యాన్ని అమ్ముకునేందుకూ అడుగడుగునా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వడ్ల కుప్పల మీదే అన్నదాతల గుండెలు ఆగిపోతున్నా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కనికరం లేదా?" అని మాజీ మంత్రి, భారాస డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ప్రశ్నించారు. గురువారం ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ

- మిగతా 2వ పేజీలో



# ప్రతి పేద కుటుంబానికి సొంతిల్లు

## లక్ష జనాభా దాటిన చోట మరో తహసీల్దారు నియామకం

- రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- నల్గొండలోని గ్రామకంఠం భూములకు పట్టాలివ్వాలి: కోమటిరెడ్డి
- ఉమ్మడి నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల సమీక్ష

రాష్ట్రంలోని పేదలందరికీ భద్రమైన భవిష్యత్తును అందించడమే ప్రభుత్వ సంకల్పమని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టంచేశారు. ఇందిరమ్మ పథకంలో భాగంగా పేద కుటుంబాలన్నింటికీ సొంతిళ్లను సమకూర్చడం, భూ యజమానులకు వారి భూమిపై స్పష్టమైన హక్కులను కల్పించడం లక్ష్యంగా రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం పని చేస్తోందన్నారు. గురువారం ఆయన హైదరాబాద్‌లో... ఉమ్మడి నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు సంబంధించి గృహ నిర్మాణం, రెవెన్యూ అంశాలపై మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డితో కలిసి సమీక్షించారు.

**హైదరాబాద్, మే 07 (ప్రజాతీర్పు)**

ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ... "ప్రతి కుటుంబానికి సొంతిల్లు, భూమి వాటి ఆత్మగౌరవానికి ప్రతీకలు. అందుకే సొంత స్థలాల్లో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకుంటున్న పేదలకు రూ.5 లక్షలు ఇస్తున్నాం. ఇప్పటికే నాలుగు లక్షల ఇళ్లను మంజూరు చేశాం. ఇళ్లకు సంబంధించిన అధికారాలన్నీ దాదాపుగా కలెక్టర్లకే దఖలు పరిచాం. లబ్ధిదారులకు బిల్లులు సక్రమంగా, అందేలా చూడాలి. పారదర్శకంగా, జవాబుదారీతనంతో విధులు నిర్వర్తించాలి. ఎక్కడ పొరపాటు జరిగినా ఉపేక్షించేది లేదు. ఈ మేరకు జిల్లా స్థాయిలో యంత్రాంగమంతా సమన్వయంతో పనిచేస్తే సమస్యలు ఎక్కడివక్కడే పరిష్కారమవుతాయి. గతంలో ఇందిరమ్మ పథకానికి సేకరించి, వినియోగించుకోని భూముల్లో అర్హులకు ఇళ్ల పట్టాలు జారీ చేసేలా కలెక్టర్లు చొరవ చూపాలి. గతంలో ఇల్లు మంజూరైనా పూర్తి చేసుకోలేని వారికి వెసులుబాటు కల్పించే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వముంది. రెండు పడక గదుల ఇళ్ల పనులు ఏ స్థాయిలో ఉన్నా, ఈ నెల 20లోపు లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలి.

రాష్ట్రవ్యాప్తంగా అవసరమున్న చోట రెవెన్యూ, రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు నూతన భవనాలను నిర్మించనున్నాం. వీటి కోసం ప్రజలకు అందుబాటులో ఉండే ప్రదేశాలను ఎంపిక చేయాలి. లక్షకుపైగా జనాభా ఉన్న మండలాల్లో, అవసరానికి అనుగుణంగా, అదనంగా మరో తహసీల్దార్‌ను నియమిస్తాం. ఈ విషయంలో జిల్లా కలెక్టర్లు ప్రతిపాదనలను సిద్ధం చేయాలి. రెవెన్యూ శాఖలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి, ఆర్డీవోలకు విస్తృత అధికారాలను

- మిగతా 2వ పేజీలో



## త్వరలోనే అందుబాటులోకి హార్ముజ్

### అమెరికా, ఇరాన్‌ల మధ్య ఒప్పందం దాదాపు ఖరారు

**టెహ్రాన్, మే 07**

ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హార్ముజ్ జలసంధి త్వరలోనే తెరుచుకొనే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ విషయంలో అమెరికా, ఇరాన్‌లు మధ్య ఒప్పందం దాదాపు ఖరారైనట్లు సమాచారం. హార్ముజ్‌ను వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకువాలని ఇరు దేశాలు నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఒకట్రెండు రోజుల్లోనే పూర్తిస్థాయి ఒప్పందం కుదిరేందుకు ఆస్కారం ఉంది. దాంతో జలసంధి పూర్తిస్థాయిలో తెరుచుకుంటుంది. అక్కడ చిక్కుకుపోయిన చమురు నౌకల రాకపోకలకు అనుమతి ఇస్తారు. అమెరికా, ఇరాన్‌ల మధ్య ఫిబ్రవరి 28న దాడులు, ప్రతిదాడులు

- మిగతా 2వ పేజీలో



## పదేళ్లలో గ్లోబల్ సిటీగా హైదరాబాద్

### 'నాస్కామ్ జీసీసీ సమిట్ 2026'లో మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, మే 07 (ప్రజాతీర్పు)**

అంతర్జాతీయ పెట్టుబడులను భారీగా ఆకర్షించేలా.. పదేళ్లలో హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ

- మిగతా 2వ పేజీలో

# అన్నీ తానై..అందరిలో ఒకడై!

## అభినందనీయం ప్రణవ్‌బాబు ప్రస్తానం

### హుజూరాబాద్‌ను కాంగ్రెస్ కోటగా మార్చే యత్నం

### ప్రజలతో మమేకమై ముందుకు.. వచ్చే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రయాణం

ఒడితల ప్రణవ్.. రాజకీయాలకంటే తనను నమ్ముకున్న ప్రజల కోసం పని చేసే వ్యక్తి. హుజూరాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కంకణం కట్టుకుని పదవి లేకున్నా నిత్యం జనంలో ఉంటూ వారి యోగక్షేమాల్లో నేనున్నానంటూ రాజకీయం చేస్తున్నారు ఒడితల ప్రణవ్‌బాబు. హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జిగా గత అసెంబ్లీ ఎన్నికల సమయం లోనే పార్టీలోని సీనియర్లను, జూనియర్లను కలుపుకుని వెళ్తూ.. జనం గుండెల్లో తనకంటూ ప్రత్యేక స్థానం ఏర్పరచుకున్నారు ఒడితెల ప్రణవ్‌బాబు. నియోజకవర్గంలో అన్ని తానై.. అందరిలో ఒకడై ముందుకుసాగుతున్నారు యువనాయకుడు ఒడితెల ప్రణవ్‌బాబు.

**(ప్రజాతీర్పు ప్రతినిధి, హుజూరాబాద్)**

ఒడితెల ప్రణవ్ బాబు రాజకీయాల్లో పదవులు కాదు.. ప్రజసేవే లక్ష్యంగా వచ్చారు. చైతన్యం ఉన్న హుజూరాబాద్ నియోజవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జిగా అన్ని తానై ముందుకు సాగుతున్నారు. ఎక్కడ ఎవరికి ఆపద వచ్చినా.. నేనున్నానని భరోసా ఇస్తున్నారు. కాంగ్రెస్ కిందిస్థాయి కార్యకర్తలకే కాకుండా అందరి వాడుగా ఎవరింట్లో శుభ, అశుభ కార్యక్రమాలు జరిగినా

- మిగతా 2వ పేజీలో





## శౌర్యానికి ప్రతీక సిందూర్

### ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేశాం

### 100 మందికిపై గా ఉగ్రవాదులను మట్టుపెట్టాం: ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ, మే 07 (ప్రజాతీర్పు)**

భారత సైన్యం శౌర్య పరాక్రమాలకు ప్రతీక 'ఆపరేషన్ సిందూర్' అని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. ఈ ఆపరేషన్ ద్వారా సైన్యం భారత సరిహద్దుల్లోని లష్కర్ ఏ తొయిబా, జైషే మహ మ్మద్ వంటి ఉగ్ర సంస్థలకు చెందిన తొమ్మి ది ప్రధాన లాంచ్ ప్యాడ్లను ధ్వంసం చేసిందని గుర్తుచేశారు. దాదాపు 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టిందని వెల్లడించారు. ఆపరేషన్‌కు ఏడాది పూర్తయిన సందర్భంగా గురువారం ప్రధాని

- మిగతా 2వ పేజీలో

# విజయ్‌కు మళ్లీ గవర్నర్ మొండిచేయి.. సారీ.. రెండోసారి!

- కలిసి వచ్చే పార్టీల వేటలో బిజీగా మారిన టీవీకే చీఫ్
- డీఎంకే, అన్నాడీఎంకే జట్టుకడితే మూకుమ్మడి రాజీనామాలు చేసేందుకు రెడీగా ఉన్న టీవీకే ఎమ్మెల్యేలు !
- అవసరమైతే న్యాయపోరాటానికీ సిద్ధమని వ్యాఖ్య
- నూతన ప్రభుత్వ ఏర్పాటుపై తమిళనాట కొనసాగుతున్న ప్రతిష్టంభన
- రాజ్యసభ స్థానానికి అన్నాడీఎంకే నేత షణ్ముగం రాజీనామా
- అన్నాడీఎంకేను చీల్చి టీవీకేతో షణ్ముగం కలుస్తారని ఊహాగానాలు




చెన్నై: తొలి సినిమాతోనే బ్లాక్‌బస్టర్ హిట్ కొట్టినట్లు తమ మొదటి ఎన్నికల్లోనే అత్యధిక స్థానాల్లో గెలిచి దాదాపు అధికారతీరాలకు చేరిన టీవీకే గంటలు గడుస్తున్నా ప్రభుత్వ ఏర్పాటు గండాన్ని దాటలేక అవస్థలు పడుతోంది. మ్యాజిక్ ఫిగర్ సాధించాకే తన వద్దకు రావాలని ఓవైపు గవర్నర్ అర్లేకర్ స్పష్టంచేయడం, మరోవైపు పదవీయోగం దక్కకుండా చేసేందుకు ద్రవిడ దిగ్గజ పార్టీలు డీఎంకే, అన్నాడీఎంకే కలిసి పనిచేయనున్నాయనే వార్తల నడుమ టీవీకే చీఫ్ విజయ్ వేగంగా పావులు కదుపుతున్నారు.

తమ ప్రియతమ హీరో, నేతను ముఖ్యమంత్రికాకుండా అడ్డుతగిలితే మూకుమ్మడి రాజీనామాలు చేసేందుకూ వెనుకాడబోమని టీవీకే ఎమ్మెల్యేలు ప్రతినబూనారన్న వార్త తమిళనాట సంచలనం సృష్టిస్తోంది. 24 గంటల వ్యవధిలో రెండుసార్లు ప్రత్యేకంగా కలిసి అభ్యర్థించినా గవర్నర్ మనసు మార్చుకోకపోవడంతో సర్వోన్నత న్యాయస్థానంలో న్యాయపోరాటానికి సిద్ధపడేందుకు టీవీకే రెడీగా ఉందన్న వార్త చక్కర్లు కొడుతోంది. ఆలోపు భావసారూప్య పార్టీల మద్దతు కూడగట్టేందుకూ టీవీకే శతథా ప్రయత్నిస్తోంది.

టీవీకే అభ్యర్థనతో మద్దతు ఇచ్చే ఆలోచన ఉన్నా బీజేపీ ఒత్తిడి కారణంగా అంతటి సాహసం చేసే దమ్ములేక అన్నాడీఎంకే మిన్నకుండిపోయిందని వార్తలు వినవస్తున్నాయి. టీవీకే కూటమిలోకి దూకేయకుండా తమ ఎమ్మెల్యేలను కాపాడుకునేందుకు ఇప్పటికే అన్నాడీఎంకే రిసార్ట్ రాజకీయాలకు శ్రీకారం చుట్టింది. అటు అన్నాడీఎం కలిసిరాక, ఇటు ఐదుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేల మద్దతు సరిపోక విజయ్ ఇతర పార్టీల అగ్రనేతలతో సమాలోచనలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. దీంతో తమిళనాట ఏ పార్టీ/కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తుందనే దానిపై తలపండిన రాజకీయ పండితులు సైతం ఎటూ తేల్చలేకపోతున్నారు. గవర్నర్ అర్లేకర్ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు విజయ్ గురువారం లోక్‌భవన్‌కు వెళ్లారు. తమకు అవకాశమిస్తే అసెంబ్లీ బల నిరూపణ చేసుకుంటామని గవర్నర్‌ను లిఖితపూర్వకంగా అభ్యర్థించారు. ఇందుకు గవర్నర్ నుంచి సానుకూల స్పందన కరువైంది. 118 మంది ఎమ్మెల్యేల మద్దతుతో వస్తేనే సాధారణ మెజార్టీ సాధించినట్లు భావించి ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశమిస్తానని విజయ్‌కు గవర్నర్ స్పష్టంచేశారు. తమకంటే ముందుగా మరే పార్టీ లేదా కూటమికి ప్రభుత్వ ఏర్పాటు అవకాశం ఇవ్వొద్దని విజయ్ కోరారని, అందుకు గవర్నర్ సమ్మతి తెలిపారని లోక్‌భవన్ వర్గాలు వెల్లడించాయి. గవర్నర్‌తో విజయ్ భేటీ 40 నిమిషాల్లోపే ముగిసింది. అన్నాడీఎంకే సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు సీవీ షణ్ముగం గురువారం రాత్రి అనూహ్యంగా తన రాజ్యసభ స్థానానికి రాజీనామా చేశారు. ఢిల్లీకొచ్చి సంబంధిత ఉన్నతాధికారికి తన రాజీనామా లేఖను అందజేశారు. విజయ్‌తో అన్నాడీఎంకే పొత్తు పెట్టుకుంటే రాష్ట్రానికి క్షేమదాయకమని ఫలితాలు వెల్లడయ్యాక షణ్ముగం వ్యాఖ్యానించడం తెల్సిందే. దీంతో అన్నాడీఎంకేను చీల్చి తన వర్గం ఎమ్మెల్యేలను టీవీకేకు మద్దతు ఇచ్చేలాచేసి ప్రభుత్వ ఏర్పాటుకు షణ్ముగం ప్రయత్నిస్తున్నారని వార్తలొచ్చాయి. దీనిపై ఆయన స్పందించారు. "దీనిపై నేనేమీ మాట్లాడను. నాకేమీ తెలియదు" అని అన్నారు. డీఎంకేతో అన్నాడీఎంకే పొత్తు ప్రతిపాదనలను మొదట్నుంచీ షణ్ముగం వ్యతిరేకిస్తున్నట్లు తెలుస్తోంది. పనయూర్‌లో టీవీకే ఎమ్మెల్యేలు సమావేశమయ్యారు. ఇక్కడ ఏ నిర్ణయాలు తీసుకున్నారనేది తెలియరాలేదు. అందరూ ఐక్యంగా ఉండాలని విజయ్ కోరుకుం టున్నారని పార్టీ ముఖ్యనేత తెలిపారు.

"పార్టీ అనేది అసెంబ్లీలో బలనిరూపణ చేసుకుంటుంది. మొత్తం ఎమ్మెల్యేల జాబితాను ముందస్తుగా అడగాల్సిన అవసరం గవర్నర్‌కు ఏముంది? ఉద్దేశపూర్వకంగా బీజేపీ గవర్నర్‌తో తమిళనాట రాజకీయ అస్థిరతను సృష్టిస్తోంది. గవర్నర్ వైఖరిపై శుక్రవారం నిరసనర్యాలీలు కొనసాగుతాయి" అని కాంగ్రెస్ తెలిపింది. టీవీకే అభ్యర్థనపై శుక్రవారం సమావేశమై నిర్ణయం తీసుకుంటామని సీపీఎం తెలిపింది. టీవీకే ప్రభుత్వ ఏర్పాటుకు తమ వైపు నుంచి ఎలాంటి అడ్డంకులు ఉండవని డీఎంకే చీఫ్ స్టాలిన్ స్పష్టంచేశారు. ఈ మేరకు గురువారం ఆయన 'ఎక్స్'లో ట్వీట్ చేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అల్పాహార పథకాన్ని నిర్విరామంగా కొనసాగించాలని కోరారు. సీపీఎం, సీపీఐ, వీసీకే, ఐయూఎంఎల్, ఎండీఎంకే పార్టీల నేతలతో గురువారం స్టాలిన్ సమావేశమయ్యారు. ఐక్యంగా ఉందామని కోరారు. తర్వాత సొంత పార్టీ ఎమ్మెల్యేలతోనూ మాట్లాడారు. ఏ నిర్ణయానికైనా కట్టుబడాల్సిందేనని స్టాలిన్ స్పష్టంచేశారు.

టీవీకే నేత నిర్మల్ నేతృత్వంలోని బృందం సీపీఎం రాష్ట్ర కార్యదర్శి షణ్ముగం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వీరపాండియన్, వీసీకే నేత తిరుమావళవన్‌తో వేర్వేరుగా సమావేశమైంది. తమతో కలిసిరావాలని వీళ్లను నిర్మల్ కోరారు. ఈ మూడు పార్టీలు శుక్రవారం సాయంత్రంలోగా నిర్ణయాన్ని ప్రకటించే అవకాశాలున్నాయి. డీఎంకేతో చర్చించాక చెప్తామని ఐయూఎంఎల్ నేత ఖాదర్ వెల్లడించారు. పుదుచ్చేరి క్యాంప్‌లో ఉన్న తమ ఎమ్మెల్యేలతో అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి పళనిస్వామి గురువారం రాత్రి సమావేశమయ్యారు. ఉదయం అంతా చెన్నైలో ముఖ్య నేతలతో సమావేశమైన పళనిస్వామి సరిగ్గా తొమ్మిదిన్నర గంటలకు పుదుచ్చేరిలో ఏర్పాటు చేసిన క్యాంప్‌కు చేరుకున్నారు. పార్టీ ఎమ్మెల్యేలతో సమావేశంలో నిమగ్నమయ్యారు.

## పదేళ్లలో గ్లోబల్ సిటీగా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ముంబయిలో గురువారం నిర్వహించిన 'నాస్కామ్ జీసీసీ సమిట్ 2026'లో 'బియాండ్ పాలసీ: డిజైన్డ్ టు విన్ ది గ్లోబల్ జీసీసీ రేస్' అనే అంశంపై మంత్రి ప్రసంగించారు. "2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలనే సంకల్పంతో 'తెలంగాణ రైజింగ్ విజన్ 2047'కు శ్రీకారం చుట్టాం. జీసీసీలను కేవలం బ్యాక్ ఆఫీస్ ఆపరేషన్లకే పరిమితం చేయకుండా.. వాటిని 'గ్లోబల్ వాల్యూ సెంటర్లు'గా మార్చేలా ప్రత్యేక 'కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్'ను సిద్ధం చేస్తున్నాం. పారిశ్రామికాభివృద్ధికి అన్ని రకాలుగా అనుకూలంగా ఉన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలి" అని మంత్రి శ్రీధర్‌బాబు కోరారు. హైదరాబాద్‌లో ఉన్న 'సిలికాన్ డెన్సిటీ (విభిన్న రంగాల నిపుణుల లభ్యత)'ని అందిపుచ్చుకుని 'మేడిన్ తెలంగాణ' బ్రాండ్‌ను విశ్వవ్యాప్తం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాస్కామ్ ఛైర్మన్ శ్రీకాంత్, ప్రెసిడెంట్ రాజేశ్ నంబియార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై భారాస పోరాటం ఉద్ధృతం



రైతు సమస్యల పరిష్కారానికి భారాస పోరాటాన్ని ఉద్ధృతం చేస్తుందని, ఇందుకోసం జైలుకు వెళ్లేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని ఆ పార్టీ నేత, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో రైతు సమస్యలపై మంత్రులు స్పందించడం లేదన్నారు. వరంగల్‌లో భారాస నిర్వహించిన రైతు సంగ్రామ సదస్సు విజయవంతం కావడంతో ప్రభుత్వం రైతు మేళా పేరిట మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వెళ్లి రైతు మేళా పెట్టాలని డిమాండ్‌చేశారు. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ... గింజ ధాన్యం కూడా ప్రభుత్వం కొనలేదని, ఇంకెప్పుడు కొంటారో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో రైతులు ధాన్యం కుప్పల వద్దే పడుకునే పరిస్థితి వచ్చిందని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. కాంగ్రెస్ రైతు మేళా అట్టర్‌ఫ్లాప్ అయిందని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. కేటీఆర్‌పై కాంగ్రెస్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని మాజీ ఎంపీ మాలోత్ కవిత పేర్కొన్నారు. రైతు డిక్లరేషన్ పేరుతో రైతులను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి విమర్శించారు. 100 రోజుల్లో అమలు చేస్తామన్న హామీలు 900 రోజులు గడిచినా నెరవేర్చలేదన్నారు. కేటీఆర్ సభ తర్వాత కాంగ్రెస్ నేతలు తిట్ల రాజకీయాలకు దిగారని విమర్శించారు. రైతుబంధు, రుణమాఫీ, బోనస్ హామీలు ఎందుకు పూర్తిస్థాయిలో అమలు చేయలేదో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# అన్నీ తానై..అందరిలో ఒకడై!





(మొదటి పేజీ తరువాయి)

వారి ముంగిట్లో వాలి వారికి అండగా నిలుస్తున్నారు. ఇలా ప్రజలతో మమేకమవుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి గట్టిపునాదులు వేస్తున్నారు. ఆయన ప్రజలతో మమేకమయ్యే తీరు ఇటీవల వావిలాల నుంచి వంతడుపుల వెళ్లే రహదారిలో జరిగిన ప్రమాదం రుజువు చేసింది. ప్రమాదం జరిగిందని తెలియగానే యువనాయకుడు ఒడితెల ప్రణవ్‌బాబు హుటాహుటిన అక్కడికి వెళ్లి బాధితులతో మాట్లాడి వారిని ఓదార్చారు. ఇది ఆయన మంచిమనస్సుకు.. పార్టీలకు అతీతంగా ప్రజలతో మమేకమవుతున్న తీరుకు అద్దంపట్టింది.

**పార్టీ కోసం..:** యువనాయకుడు ప్రణవ్‌బాబు వచ్చే ఎన్నికల నాటికి హుజూరాబాద్ నియోజకవర్గాన్ని కాంగ్రెస్ కంచుకోటగా మార్చే యత్నం చేస్తున్నారు. గతంలో ఇక్కడ ఈటల హవా నడవగా, ఆయన ఇప్పుడు తన ఎంపీ పార్లమెంట్ నియోజకవర్గంపై పూర్తి దృష్టి పెట్టారు. ఇక్కడి నుంచి గెలిచిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే హైదరాబాద్‌కే పరిమితమై హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలకు దూరమయ్యారు. ఇలాంటి పరిస్థితుల్లో నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జిగా ఇటు అధికారులతో.. అటు ప్రజలతో అనుసంధానంగా ఉంటూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు తన వంతు ప్రయత్నం చేస్తున్నారు. అధికారంలో లేకున్నా.. ప్రజల అవసరాలను తెలుసుకుని, వారి సమస్యల పరిష్కారం కోసం ఓ ప్రజా ప్రతినిధిగా ముందుకు సాగుతున్నారు. పార్టీ కార్యక్రమాలనూ చేపడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయమే లక్ష్యంగా సాగుతున్నారు.

**భవిష్యత్ యువనాయకుడిదే..**

హుజూరాబాద్ నియోజకవర్గంలో తాజాగా నిర్వహించిన ఓ సర్వేలో భవిష్యత్ మొత్తం యువనాయకుడు ఒడితెల ప్రణవ్‌బాబుదే అని గ్రామస్థాయి నుంచి ప్రజలు ముక్తకంఠంతో పేర్కొన్నారు. ఆయన చేస్తున్న సేవ, నియోజకవర్గ అభివృద్ధిపై ఆయనకున్న చిత్తశుద్ధి రానున్న రోజుల్లో మంచి అవకాశాలను అందించనుందని కాంగ్రెస్ కార్యకర్తలతో పాటు సామాన్య ప్రజలూ అంటున్నారు.



## సమాధానం చెప్పలేకే దాడులు

(మొదటి పేజీ తరువాయి)

అనుచరులతోనే శాంతి భద్రతలను దెబ్బతీసేలా వ్యవహరించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనన్నారు. ప్రజల ద్వారా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధుల క్యాంపు కార్యాలయాలపైనే ముప్పేట దాడులు జరుగుతుంటే రా ష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నట్లా? లేనట్లా? అని మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. కరీంనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై, ఎమ్మె ల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై బీజేపీ శ్రేణులు చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే ఇలాంటి పరిస్థితులు నెలకొనడం అత్యంత దురదృష్టకరమన్నారు. దాడులకు పాల్పడినవారిపై చర్యలు తీసుకుని, రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు ఆపకపోతే ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజలే వీధుల్లోకి రావాల్సి వస్తుందని హెచ్చరించారు.

## ప్రతి పేద కుటుంబానికి సొంతిల్లు

(మొదటి పేజీ తరువాయి)

కల్పించాం. వాటిని ఇతర ప్రయోజనాలకు వినియోగిస్తే అత్యంత కఠినంగా వ్యవహరిస్తాం" అని హెచ్చరించారు. మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ... ఇందిరమ్మ గృహాలు, రెవెన్యూకు సంబంధించిన భూమి హక్కులు, సరిహద్దుల సమస్యలపై పలు అంశాలను ప్రస్తావించారు. మరో మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ... నల్గొండ పురపాలకంలో విలీనమైన గ్రామ కంఠంలోని స్థలాల్లో సరైన పత్రాలు లేక యజమానులు ఇబ్బందులు పడుతున్నారని, పట్టాలు జారీ చేయాలని కోరారు. సమావేశంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి, ప్రభుత్వ సలహాదారు జితేందర్‌రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఆయా జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

## త్వరలోనే అందుబాటులోకి హార్మూజ్

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభమయ్యాయి. ఆ తర్వాత హార్మూజ్‌ను ఇరాన్ మూసివేసింది. కొన్ని దేశాల నౌకలకు మాత్రమే అనుమతి ఇస్తోంది. అనంతరం అమెరికా కూడా జలసంధిలో ఇరాన్ ఓడరేవులను దిగ్బంధించింది. హార్మూజ్ మూసివేతతో చమురు రవాణా స్తంభించిపోయింది. చమురు, ఎల్పీజీ ధరలు పెరిగిపోయాయ. ప్రధానంగా ఆసియా దేశాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. హార్మూజ్‌లో ఇరాన్ ఆంక్షల వల్ల చిక్కుకుపోయిన నౌకలను విడిపించేందుకు అమెరికా సైన్యం ప్రాజెక్ట్ ఫ్రీడమ్‌ను ప్రారంభించింది. కానీ, ఇరాన్‌తో చర్చల్లో చెప్పుకోదగ్గ పురోగతి లభించడంతో ప్రాజెక్ట్ ఫ్రీడమ్‌ను నిలిపివేస్తున్నట్లు అమెరికా తెలిపింది. ఇరాన్‌తో చర్చలు సానుకూలంగా సాగుతున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. ఒప్పందానికి రాకపోతే ఇరాన్‌పై మళ్లీ బాంబు దాడులు మొదలవుతాయని ఆయన స్పష్టంచేశారు. పశ్చిమాసియాలో రెండు నెలలుగా కొనసాగుతున్న సంక్షోభానికి త్వరలోనే తెరపడవచ్చున్న సంకేతాలు రావడం గురువారం అంతర్జాతీయ మార్కెట్లను ఉత్తేజపరిచింది. స్టాక్ మార్కెట్లు పుంజుకున్నాయి. అమెరికా, ఇరాన్‌ల మధ్య ఒప్పందం అతి త్వరలోనే కుదురుతుందని భావిస్తున్నట్లు పాకిస్తాన్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి తాహీర్ అంద్రాబీ చెప్పారు. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో గురువారం వాటికన్ సిటీలో పోప్ లియో14తో సమావేశయ్యారు. మధ్యప్రాచ్యంలో శాశ్వత శాంతిని సాధించడానికి సాగుతున్న ప్రయత్నాల గురించి చర్చించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల పోప్ లియో14పై విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అమెరికా, వాటికన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలను తగ్గించేందుకు మార్కో రూబియో ప్రయత్నించినట్లు తెలుస్తోంది. అలాగే వాటికన్ విదేశాంగ మంత్రి కార్డినల్ పెట్రో పారోలిన్‌తోనూ రూబియో భేటీ అయ్యారు. పశ్చిమాసియా పరిణామాలపై చర్చించారు.

## శౌర్యానికి ప్రతీక సిందూర్

(మొదటి పేజీ తరువాయి)

తన సోషల్‌మీడియా ఖాతాల 'డీపీ'లో తన ఫొటోకు బదులుగా ఆపరేషన్ సిందూర్ లోగో పెట్టారు. ఈ సందర్భంగా యావత్ భారతవనికి సందేశమిచ్చారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత సాయుధ బలగాల పరాక్రమాన్ని వెలకట్టలేమని ప్రధాని కొనియాడారు. పహల్గాంలోఅమాయక భారతీయులను పొట్టన పెట్టునపెట్టుకున్నందుకు ప్రతిగా, భారత్ ఉగ్రవాదానికి గట్టి సమాధానమిచ్చిన సందర్భమని గుర్తుచేసుకున్నారు. దేశ ప్రజలం దరూ తమ సోషల్ మీడియా ఖాతాలకు సం బంధించిన 'డీపీ'ల్లో 'ఆపరేషన్ సిందూర్' లోగో పెట్టాలని పిలుపునిచ్చారు.

## కర్షకుల గుండెలు ఆగిపోతున్నా కనికరం లేదా?

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. అనంతరం సూర్యాపేట జిల్లా కోదాడలో నిర్వహించిన భారాస నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయా సందర్భాల్లో హరీశ్‌రావు మాట్లాడుతూ... "మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి వడ్లను చాలా బాగా కొంటున్నట్లు, రైతులకు ఇబ్బందుల్లేనట్లు గొప్పలు చెప్పారు. నేను చౌటుప్పల్ మార్కెట్ యార్డులో రైతుల సమస్యలను తెలుసుకున్నా. ఇక్కడి మార్కెట్‌లో తేమ చూసేందుకు పది రోజులు, సంచులిచ్చేందుకు వారం, కాంటా వేసేందుకు వారం, మిల్లుకు తరలించేందుకు మరో వారం సమయం పడుతోంది. తీరా మిల్లుకు తీసుకెళ్లాక లారీకి నాలుగైదు బస్తాలు కోత పెడుతున్నారు. మంత్రులు రైతుల గోసను క్షేత్రస్థాయికి వచ్చి వినాలి. 'తరుగు పెడితే తోలు తీస్తా' అన్న ముఖ్యమంత్రి ఇప్పుడు ఎవరి తోలు తీస్తారో చెప్పాలి. మక్కలు, పొద్దుతిరుగుడు గింజలు కొని నెలలు దాటుతున్నా రైతుల ఖాతాల్లో ఒక్క రూపాయి వేయలేదు. జొన్నలు, సెనగలు కొనుగోలు చేయని మీరు ఏముఖం పెట్టుకుని రైతు భరోసా వారోత్సవాలు నిర్వహిస్తున్నారు?

**కరోనా కంటే కాంగ్రెస్ డేంజర్**

కరోనా సమయంలో భారాస ప్రభుత్వం రైతుబంధు, ధాన్యం కొనుగోళ్లతోపాటు అన్ని పథకాలను అమలు చేసింది. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం ఆర్థికంగా చితికిపోయింది. కరోనాతో పోల్చుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే డేంజర్. సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీల అమలులో కంటే దిల్లీకి వెళ్లడంలోనే రికార్డు సృష్టించారు. 2021 యాసంగిలో మేం 93 వేల టన్నుల ధాన్యం కొన్నాం. ఇప్పుడు 70 వేల టన్నులకే ప్రభుత్వం ఆపసోపాలు పడుతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన ధాన్యం సేకరించాలి. కొనుగోలు కేంద్రాలకు సరిపడా లారీలను, గోనె సంచులను పంపాలి" అని డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వం వచ్చాక దళిత యువకుడు కర్ల రాజేశ్ మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకుంటామని హరీశ్ స్పష్టంచేశారు. ఆయా కార్యక్రమాల్లో భారాస నేతలు పాల్వాయి స్రవంతి, పల్లె రవికుమార్, విద్యాసాగర్, నిరంజన్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, బడుగుల లింగయ్య యాదవ్, బొల్లం మల్లయ్య యాదవ్, ప్రభాకర్‌రెడ్డి, భగత్, రాకేశ్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మంచిర్యాల పట్టణ ఆరోగ్య కేంద్ర్రాన్ని ఆకస్మికంగా తనికి

### మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మదూకర్

**(అరికిల్ల జయకుమార్, మంచిర్యాల మండల్, ప్రజా తీర్పు) మే7**

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 22 వ డివిజన్ లోని లిపట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీ దర్ని మధూకర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన వైద్యుల అటెండెన్స్ రిజిస్టర్ ను,హాస్పిటల్ లో అందుబాటులో ఉన్న వైద్య పరికరాలను,మందులను మేయర్ పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో వైద్యులు సకాలంలో అందుబాటులో ఉండాలని,అన్ని రకాల వైద్య పరీక్షలు,అవసరమైన చికిత్స అందించాలని,అత్యవసర పరిస్థితులలో మాత్రమే పెద్ద హాస్పిటల్ కు రెఫరల్ చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ణవీసూ వైద్యాధికరితో ఫోన్లో మాట్లాడి ఇక్కడ నెలకొన్న సమస్యలపైన తగిన సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శ్రీమతి కంకణాల రోజాశ్యాంసుందర్, మరియు హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## బిదరెల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన చైర్మన్‌గా అంబేకర్ సాయిరాం బాధ్యతలు స్వీకరణ

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే,ప్రజా తీర్పు భైంసా,) మే 07**



నిర్మల్ జిల్లా ముధోల్ మండలంలోని బిదరెల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పీఏసిఎస్, నూతన చైర్మన్‌గా అంబేకర్ సాయిరాం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, రైతులు,నాయకులు పాల్గొన్నారు. బిదరెల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పీఏసిఎస్, నూతన చైర్మన్‌గా అంబేకర్ సాయిరాం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ పదవీ స్వీకారం సందర్భంగా సంఘం కార్యాలయంలో ఒక కార్యక్రమం, నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో రైతులు,సహకార సంఘ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. వీరంతా నూతన చైర్మన్ అంబేకర్ సాయిరాంను,అభినందించారు. తన పదవీకాలంలో రైతుల సంక్షేమం, సహకార వ్యవస్థ బలోపేతం కోసం కృషి, చేస్తానని అంబేకర్ సాయిరాం ఈ సందర్భంగా ప్రకటించారు. రైతులకు ప్రభుత్వ పథకాలు సకాలంలో అందేలా చూస్తానని ఆయనహామీ ఇచ్చారు.

## ఇంటర్ బోర్డు విలీనంపై ప్రభుత్వం పునరాలోచించాలి

### ఎకనామిక్స్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావుల తిరుమల్

**మంథని, మే-07(ప్రజాతీర్పు)**



తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డును విద్యాశాఖలో విలీనం చేసే అంశంపై ప్రభుత్వం మరోసారి పునరాలోచన చేయాలని తెలంగాణ ఎకనామిక్స్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావుల తిరుమల్ ఒక ప్రకటనలో కోరారు. ప్రత్యేకంగా కొనసాగుతున్న ఇంటర్మీడియట్ బోర్డును విలీనం చేయడం వల్ల విద్యార్థులపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. ప్రత్యేక బోర్డు ఉండటం వల్లనే జాతీయ స్థాయి పరీక్షల్లో తెలుగు రాష్ట్రాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని పేర్కొన్నారు. ఈ మార్పుల వల్ల విద్యార్థులతో పాటు ఇంటర్ వ్యవస్థలో పనిచేస్తున్న అధ్యాపకులు, ప్రిన్సిపాల్లు, సిబ్బంది కూడా ఇబ్బందులకు గురయ్యే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఇంటర్మీడియట్ అడ్మిషన్ల ప్రక్రియకు షెడ్యూల్ ప్రకటించిన బోర్డు వెంటనే దానిని రద్దు చేయడం సరికాదన్నారు. పాఠశాలల్లో, కళాశాలలను విలీనం చేయడం వల్ల అనేక రకాల సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. ఈ సమస్యలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం విలీన అంశంపై మేధావులు, విద్యావేత్తలతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని రావుల తిరుమల్ కోరారు.




## ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్

**(భూక్య సందీప్, ప్రజాతీర్పు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా) మే 07**

గురువారం ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఈవీఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎంల భద్రతా ఏర్పాట్లపై ప్రతి నెలా క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే గురువారం గోడౌన్‌ను పరిశీలించినట్లు తెలిపారు .తనిఖీలో భాగంగా సీసీ కెమెరాల నియంత్రణ గదిని సందర్శించి, కెమెరాల పనితీరు, రికార్డింగ్ వ్యవస్థలను పరిశీలించారు. గోడౌన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని అధికారులకు సూచించారు. అనుమతి లేని వ్యక్తులను గోడౌన్ పరిసరాల్లోకి అనుమతించరాదని భద్రతా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లను పరిశీలించి సంతకం చేశారు. ఈ తనిఖీలో కొత్తగూడెం ఆర్ డి ఓ మధు,ఎన్నికల సూపరింటెండెంట్ రంగప్రసాద్, ఎన్నికల సిబ్బంది నవీన్, సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడి ఇంటికి ఉచిత కరెంట్,కడుపు నిండా సన్న బియ్యం

### ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మే 7.**



జగిత్యాల రూరల్ మండలం పోలాస గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక రైతు వారం కార్యక్రమంలో భాగంగా గురువారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు,విద్యుత్ శాఖ పి ఏం కుసుమ్ పై అన్నదాతలకు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ .అనంతరం రైతు వేదిక ఆవరణలో ఏర్పాటు చేసిన సోలార్ పంపు సెట్ ను పరిశీలించిన జగిత్యాల శాసనసభ్యులు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు పథకంలో నిరుపేదలకు ఇళ్లు మంజూరు. పేద మధ్యతరగతి ప్రజలకు అందరికీ 200 యూనిట్ల ఉచిత కరెంటు. జగిత్యాల నియోజ కవర్గం లో 78 వేల ఇళ్లకు ఉచిత కరెంట్ అమలు చేయడం జరుగుతుంది. పోలాస గ్రామంలో దాదాపు 1000 ఇండ్లకు ఉచిత కరెంట్ గ్రామంలో 1800 మందికి రేషన్ కార్డులు ఉన్న వారికి సన్న బియ్యం పంపిణీ సోలార్ ఉపయోగంతో పర్యావరణానికి హాని కలగకుండా విద్యుత్ ఉత్పత్తి. ప్రజలు నూతన అవకాశాలు ఉపయోగిం చుకోవాలి.. మహిళా సమాఖ్య సభ్యులు ప్రమాదబాషాత్తు మరణిస్తే 10 లక్షల, సహజ మరణం 2 లక్షలు వస్తాయి. మహిళ సమాఖ్య లో సభ్యులుగా చేరి ప్రభుత్వం పతకాలు లబ్ధి పొందాలి అన్నారు. రాష్ట్ర ప్రజలకు అందరికీ 5లక్షల చొప్పున ఇందిరమ్మ బీమా పథకం త్వరలో అమలు చేయబో తున్నాం.. వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు రైతులు ఉపయోగించుకోవాలి. సివిల్ సప్లై కార్పొరేషన్, మార్క్ ఫెడ్ రెండు కూడా నష్టాల్లోనే ఉన్నాయి అన్నారు. వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తల నుండి పంట సాగు బడి అంశాలు నేర్చుకోవాలని రైతులు పంట సాగు పై పెట్టుబడి తగ్గించి లాభాలు ఆర్జించాలని ఆకాంక్షించారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్ర మంలో ణజజ అధ్యక్షులు గాజంగి నందయ్య, ణూూ భాస్కర్,సర్పంచ్ శంకర్,ూజు సుదర్శన్,ూవీజ ఛైర్మెన్ గడ్డం నారాయణరెడ్డి, ణజు గంగారం,ూణూ తిరుపతి నాయక్,ూణజు జవహర్ నాయక్, ప్రొఫెసర్ సుజాత, సైంటిస్ట్ రవి,నాయకులు నక్కల రవీందర్ రెడ్డి బాల ముకుందం రౌతు గంగాధర్ చిర్ర నరేష్ జయరామ్ సురేష్ గంగారెడ్డి వెంకట రెడ్డి భారతపు భూమయ్యా గ్రామ మండలనాయకులు, రైతులు, అధికారులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

### పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మే 7.**

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర గురువారం జగిత్యాల జిల్లాలో పర్యటించారు. 2025-26 యాసంగి (రబీ) సీజన్‌కు సంబంధించి జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు మరియు రైస్ మిల్లులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలోని పూడూరు గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కమిషనర్, రైతులతో నేరుగా మాట్లాడారు. ధాన్యం సేకరణలో ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. తూకంలో తేడాలు లేకుండా చూడాలని మరియు రైతులకు కనీస మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకొని ధాన్యం కొనుగోళ్లు వేగవంతం అయ్యేలా మరియు రైతులకు అన్ని రకాల అవగాహనాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో జాప్యం జరగకుండా ఉండేందుకు మిల్ ట్యాగింగ్ ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించేలా రవాణా సౌకర్యాలను పర్యవేక్షించాలని సూచించారు. జిల్లాలోని నూకపెల్లి గుణ గంగన్ రైస్ మిల్లును సందర్శించి, అక్కడ ధాన్యం నిల్వ సామర్థ్యం మరియు మిల్లింగ్ ప్రక్రియను పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా 'కస్టమ్ మిల్లింగ్ రైస్' ( సి ఎం ఆర్ ) అప్పగించాలని మిల్లర్లకు సూచించారు. జిల్లా యంత్రాంగం మరియు పౌర సరఫరాల అధికారులు సమన్వయంతో పనిచేసి, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. ముఖ్యంగా తేమ శాతం విషయంలో రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.



## డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో వేసవి కరాటే శిక్షణ శిబిరం

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మే 7**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి శాసనసభ్యులు, గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు బెల్లంపల్లి పట్టణంలోని నెం 2 ఇంక్లైన్ బస్తీ, ప్రభుత్వ పాఠశాలలో డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ ఆథారిటి ఆధ్వర్యంలో మాస్టర్ లు విజ్జిగిరి రవి, ముల్కాల వెంకటస్వామి, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి కరాటే శిక్షణబిశిబిరం ను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి రమేష్ బాబు,మరియు మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ.. నేటి కాలంలో ఆత్మరక్షణ విద్యల ప్రాధాన్యతను వివరించారు. ముఖ్యంగా బాలికలు కరాటే, కాటాస్, సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ నేర్చుకొవడం ద్వారా ఆత్మవిశ్వాసం పెంపొందించ్చుకోవచ్చని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు అలోచించి తమ పిల్లలను కరాటే శిక్షణ శిబిరంకు పంపించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పిల్లలు క్రమశిక్షణతో సాధన చేయాలని తెలిపారు.

## ప్రజా పాలనా -ప్రగతి ప్రణాళిక రైతువారము అన్నదాత - విద్యుత్ ప్రదాత

**(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట) మే 7**



ఇల్లంతకుంట కేంద్రం లోని రైతు వేదికలో 99 రోజుల ప్రజా పాలన -ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారము కార్యక్రమంలో ఈ రోజు వ్యవసాయ క్షేత్రాలు - సౌర విద్యుత్ కేంద్రాలు గురించి అందరి రైతులకు టీ.జీ.న.పీ.డీ.సీ.ఏల్, రాజన్న-సిరిసిల్ల ఆధ్వర్యంలో ఇల్లంతకుంట మండల రైతు-వేదికలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో రైతులకు పీ.ఎం.కుసుమ-ూ, పీ.ఎం.కుసుమ-జ, మరియు పీ.ఎం. సూర్య గర్ గురించి వివరించడం జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏఎంసి వైస్ చైర్మన్ ప్రసాద్, మరియు హార్టికల్చర్ ఆఫీసర్ వినయ్ టీజీనపీడీల్ ఏ.ఈ.రంగు నగేష్ తదితరులు పాలుగోన్నారు

# కొత్తవారిపేటలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించిన కాసిపేట పోలీసులు

### సైబర్ మోసాలు, ట్రాఫిక్ భద్రత,డ్రగ్స్ నిర్మూలనపై ప్రజలకు అవగాహన

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) మే 7**



ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం ఉదయం మందమర్రి సీఐ పర్స రమేష్,కాసిపేట ఎస్ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో కాసిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తవారిపేట గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 38 ద్విచక్ర వాహనాలు,2 ఆటోలను తనిఖీ చేసి, నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు జరిమానాలు విధించారు. అదేవిధంగా ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత, సైబర్ మోసాల నివారణ, శాంతిభద్రతల పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ,సైబర్ మోసాలు మరియు సోషల్ మీడియా విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలియని లింకులను ఓపెన్ చేయకూడదని, ఓటీపీలు మరియు బ్యాంకు వివరాలను ఎవరితోనూ, పంచుకోకూడదని తెలిపారు. ఫేక్ కాల్స్, ఫిషింగ్ సందేశాలు, సోషల్ మీడియా మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అవగాహన,కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని,హెల్మెట్ ధరించడం,సీటుబెల్ట్ వినియోగం తప్పనిసరి అని,మద్యం సేవించి వాహనం నడపకూడదని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్-100 సేవలను వినియోగించాలని తెలిపారు. గంజాయి మరియు మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. గంజాయి, డ్రగ్స్ వినియోగం ఆరోగ్యానికి, సమాజానికి హానికరమని వివరించారు. యువత ఈ అలవాట్లకు దూరంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. రైతులు నకిలీ విత్తనాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ధృవీకరించిన విక్రేతల వద్ద నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని తెలిపారు. బాల్య వివాహాలు,వరకట్నం వంటి సామాజిక దుష్ప్రవర్తనలను నిరోధించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం స్వీయరక్షణ మరియు నేరాల నియంత్రణకు సీసీటీవీ కెమెరాల ఏర్పాటు ఎంతో అవసరమని తెలిపారు. గ్రామాల ప్రవేశ,నిష్క్రమణ ప్రాంతాల్లో అలాగే ఇళ్ల వద్ద సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నేరాలను తగ్గించడంతో పాటు భద్రతను పెంచవచ్చని వివరించారు. మానసిక ఒత్తిడి ఎదురైనప్పుడు కుటుంబసభ్యులు, స్నేహితులతో మాట్లాడాలని, అవసరమైతే కౌన్సెలింగ్ తీసుకోవాలని సూచించారు. సమస్యలకు ఆత్మహత్య పరిష్కారం కాదని అవగాహన కల్పించారు. ప్రజల్లో భద్రతపై అవగాహన పెంపొందించడం, నేరాలను నివారించడం లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు.

# అధికార పార్టీకి ఒక న్యాయం..? ప్రతిపక్షానికి మరో న్యాయం..?





## చెంగిచెర్లలో అక్రమ నిర్మాణాలపై డబుల్ స్టాండర్డ్ బహిర్గతం

**బోడుప్పల్ మే 7 (ప్రజాతీర్పు )**

మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లాలోని బోడుప్పల్ సర్కిల్ పరిధిలో చెంగిచెర్ల ప్రాంతంలో అక్రమ షెడ్ల నిర్మాణాలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. ప్రధాన రహదారులు, క్రాస్ రోడ్లు, ప్రజల రాకపోకలకు కీలకమైన ప్రాంతాల్లోనే భారీ షెడ్లు నిర్మించబడుతున్నప్పటికీ, సంబంధిత మున్సిపల్ మరియు టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం తమ బాధ్యతలను విస్మరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చెంగిచెర్ల క్రాస్ రోడ్ నుంచి చర్లపల్లి వెళ్లే ప్రధాన రహదారిలో కొంతకాలం క్రితం ఒక భారీ షెడ్ నిర్మాణం జరిగింది. ఈ నిర్మాణంపై స్థానికులు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, మున్సిపల్ అధికారులు స్పందించకపోవడం గమనార్హం. స్థానికుల మాటల్లో, ఆ నిర్మాణం వెనుక అధికార పార్టీకి చెందిన నాయకుల మద్దతు ఉండటంతోనే అధికారులు మౌనం వహించారని ఆరోపిస్తున్నారు. ఫలితంగా ఆ అక్రమ నిర్మాణం ఎలాంటి అడ్డంకులు లేకుండా పూర్తయింది.ఇక అదే ప్రాంతంలో, ఆ భారీ షెడ్‌కు ఎదురుగా మరో షెడ్ నిర్మాణం ప్రతిపక్ష పార్టీకి చెందిన వ్యక్తుల ఆధ్వర్యంలో ప్రారంభమైంది. అయితే ఈసారి మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి, పనులను నిలిపివేయడంతో పాటు షెడ్‌ను సీజ్ చేయడం జరిగింది. ఈ పరిణామం స్థానికంగా తీవ్ర చర్చకు దారితీసింది.ఈ రెండు సంఘటనలను పరిశీలిస్తే, బోడుప్పల్ సర్కిల్‌లో అధికార పార్టీకి ఒక విధానం, ప్రతిపక్షానికి మరో విధానం అమలవుతోందనే అభిప్రాయం బలపడుతోంది. అక్రమ నిర్మాణాల విషయంలో చట్టం అందరికీ సమానంగా ఉండాల్సినప్పటికీ, ఇక్కడ మాత్రం రాజకీయ ప్రభావం ఆధారంగా చర్యలు తీసుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### స్థానికులు ప్రశ్నిస్తున్నారు

"అధికార పార్టీకి చెందినవారు అక్రమంగా నిర్మాణాలు చేస్తే ఎందుకు చర్యలు లేవు? ప్రతిపక్షానికి చెందినవారిపై మాత్రమే ఎందుకు కఠిన చర్యలు?" అని.బోడుప్పల్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని, వీటి వెనుక కొంతమంది బడా నాయకుల ప్రమేయం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో మున్సిపల్ మరియు టౌన్ ప్లానింగ్ శాఖల పని తీరు పై ప్రజల్లో అనుమానాలు మరింత పెరుగుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, అక్రమ నిర్మాణాలపై పార్టీ భేదం లేకుండా సమానంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. లేదంటే "ఉన్నోడికి ఒక న్యాయం.. లేనివాడికి మరో న్యాయం" అనే భావన మరింత బలపడే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.



## సాకి చెరువులో గుర్రపు డెక్క తొలగింపు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్ చేరు, మే 07 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

చెరువుల సంరక్షణ కోసం శరవేగంగా గుర్రపుడెక్క తొలగింపు పనులను చేపడుతున్నట్లు పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు పటాన్చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువులో 70 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న గుర్రపు డెక్క తొలగింపు పనులను గురువారం ఉదయం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమయ్యే లోపు పనులు పూర్తి కావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు డివిజన్ పరిధిలోని తిమ్మక్క చెరువు, జేపీ కాలనీ డివిజన్ పరిధిలోని దోషం చెరువులలోను ఒక కోటి రూపాయల అంచనా వ్యయంతో అతి త్వరలో గుర్రపు డెక్క తొలగింపు పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు గుర్రపు డెక్క తొలగించడం వలన చెరువు నీటి సామర్థ్యం పెరగడంతో పాటు చెరువుల పరిశుభ్రత మెరుగుపడటం భూగర్భ జలాలు మట్టం పెరగడం వంటి లాభాలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, సపాన దేవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు నివార్తి, ఎట్టయ్య, టప్ప కుమార్, నర్రా బిక్షపతి, వెంకటేష్, సత్తయ్య, రామ్మోహన్, ఏఈ ఫైజాన్, తదితరులు పాల్గొన్నారు.



## గుమ్మడిదల లో 26 లక్షల రూపాయల విలువైన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్ చేరు, మే 07 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

గుమ్మదల మున్సిపాలిటీ, మండల పరిధిలోని వివిధ వార్డులు, గ్రామాల పరిధిలోని 26 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల ద్వారా మంజూరైన 26 లక్షల రూపాయల విలువైన చెక్కులను పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు పంపిణీ చేశారు. గురువారం ఉదయం గుమ్మడిదల తహసిల్దార్ కార్యాలయం అవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణా తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఆడపిల్ల పెళ్లి భారం కాకూడదన్న సమన్నత లక్ష్యంతో దేశంలోనే మొట్ట మొదటి సారిగా ఈ పథకాన్ని ప్రవేశ పట్టడం జరిగిందని తెలిపారు. పూర్తి పారదర్శకతతో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి, తహసిల్దార్ పరమేశం, ఎంపీడీవో ఉమాదేవి, మున్సిపల్ కమిషనర్ దశరథ్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, విజయ్ భాస్కర్ రెడ్డి, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి రెవెన్యూ దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) మే 7**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండల కేంద్రంలోని సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించి సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి భూభారతి రెవెన్యూ దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. భూ సమస్యల పరిష్కారం లో భాగంగా ప్రభుత్వం చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి రికార్డులతో సరిచూసి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యాలయ అధికారులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ పోలీస్...మీ పోలీస్

- జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిలను మర్యాదపూర్వకంగా కలిసిన
- ఐ టి డి ఎ ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,మే 07(ప్రజాతీర్పు ):**



జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ను గురువారం మర్యాదపూర్వకంగా కలిసిన ఐటిడిఏ ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారి మంద మకరందు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల క్యాంప్ కార్యాలయ ఛాంబర్‌లో పూల మొక్క ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో గిరిజన ప్రాంతాల అభివృద్ధి, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలు తదితర అంశాలపై పరస్పరం చర్చించుకున్నారు.

# గోదాముల నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) మే 7**



వరి ధాన్యం నిల్వచేసే గోదాముల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను పాటించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని కాసిపేట మండలం గుండ్లపహాడ్, బెల్లంపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం నిల్వ గోదాములను జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, బెల్లంపల్లి తహసిల్దార్ కృష్ణ లతో కలిసి సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు నగదు చెల్లింపు త్వరగా పూర్తి చేయాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనుగోలు పూర్తి చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుండి తీసుకున్న ధాన్యాన్ని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గోదాములలో నిబంధనల ప్రకారం నిల్వ చేయాలని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 10 రైస్ మిల్లులు పని చేస్తున్నాయని, సుముఖ్ గోదాం సామర్థ్యం 20 వేల మెట్రిక్ టన్నులు ఉండగా, ఇతర గోదాముల సామర్థ్యం మొత్తం 61 వేల మెట్రిక్ టన్నులుగా ఉందని తెలిపారు. ఈ సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగిస్తూ నిల్వలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలో మిల్లింగ్ సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, రవాణా వాహనాలను మిల్లులకు తగిన విధంగా కేటాయించి, వరి ధాన్యం రవాణా, అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి అంతరాయాలు రాకుండా, హమాలి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని తెలిపారు.



## అభివృద్ధి పనుల్లో పరిశ్రమల భాగస్వామ్యం మరింత పెరగాలి

**పటాన్ చేరు, మే 07 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

గ్రామాలు పట్టణాల అభివృద్ధిలో పరిశ్రమల భాగస్వామ్యం మరింత పెరగాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని పటాన్ చేరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు గురువారం గుమ్మడిదల మున్సిపల్ కార్యాలయంలో హెట్రో పరిశ్రమ సౌజన్యంతో 80 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న అదనపు అంతస్తులు పశువుల ఆసుపత్రిలో న్యూ ల్యాండ్ పరిశ్రమ సహకారంతో 33 లక్షల రూపాయలు నిర్మించి తలపెట్టిన అదనపు గదుల నిర్మాణ పనులకు గురువారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యం కోసం ప్రజలకు మెరుగైన పరిపాలన అందించాలన్న లక్ష్యంతో గుమ్మడిదల మున్సిపల్ కార్యాలయం అదనపు అంతస్తుల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని తెలిపారు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించిన పరిశ్రమల యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలిపారు భవిష్యత్తులో మరిన్ని నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ దశరథ్, తహసిల్దార్ పరమేశం, ఎంపీడీవో ఉమాదేవి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, హుస్సేన్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సీఎం సహాయనిధి చెక్కును అందజేసిన ముధోల్ మాజీ శాసనసభ్యులు గడ్డీగారివిఠల్ రెడ్డి

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే, ప్రజా తీర్పు భైంసా) మే 07**

నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని మలేగాం గ్రామానికి చెందిన లావణ్య తండ్రి పేరు ఒడ్డె హన్మాండ్లు అనే లబ్ధిదారులకి, సుమారు 54 వేల రూపాయల సీఎం సహాయనిధి చెక్కును ఈరోజు కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.సీఎం సహాయ నిధి చెక్కును మంజూరు చేసినందుకు మన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రిగౌరవనీయులు శ్రీ జూపల్లి కృష్ణారావు, గారికీ,ముధోల్ నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మాజీ శాసనసభ్యులు గడ్డి గారి విఠల్ రెడ్డి,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మైపాల్ రెడ్డి,రమణారెడ్డి,ఆనంద్ మరియు తదితరులు ఉన్నారు.



## కుత్బుల్లాపూర్ సమస్యలపై సీఎం సలహాదారికి వినతిపత్రం

**కుత్బుల్లాపూర్, మే 07(ప్రజా తీర్పు)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఉన్న పలు సమస్యల పరిష్కారం మరియు అభివృద్ధి కొరకు ఈ రోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు, రాజ్యసభ సభ్యులు. వేంనరేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో తడిసిన పంటలను వెంటనే కొనుగోలు చేయాలి

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే ప్రజా తీర్పు భైంసా) మే 07**



బొమ్మెన సురేష్, సీపీఎం జిల్లా కార్యదర్శిసభ్యులుమాట్లాడుతూ దాస్తురాబాద్, మండలంలోని ఐకేపీ కొనుగోలు కేంద్రాలలో గత 20 రోజులుగా రైతులు తీసుకొచ్చిన వడ్లు పేరుకుపోయి ఉన్నాయని అన్నారు.ప్రభుత్వం ఆన్‌లైన్ విధానాన్నిప్రారంభించకపోవడం,రైస్ మిల్లులకు ధాన్యం తరలించే ప్రక్రియను వేగవంతం చేయకపోవడం, గోదాములలో నిల్వ సదుపాయాలు కల్పించకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈరోజు కురిసిన అకాల వర్షాలతో రైతులు పండించిన ధాన్యం వర్షంలో తడిసిముద్దవుతోందని,దీనివల్ల రైతులు భారీ నష్టాలను చవిచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వడ్లు మాత్రమే కాకుండా మక్కలు,జొన్నలు, సహా రైతులు పండించిన ప్రతి పంటను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని సీపీఎం నిర్మల్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోందన్నారు. నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ఐకేపీ కేంద్రాలు,పి ఎసిఏస్ కేంద్రలలో మార్కెట్ యార్డుల్లో ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోయాయని, అధికారులు "సంచులు లేవు లేబర్ లేదు"వంటి సాకులు చెబుతూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. రైతులు తమ ధాన్యానికి రాత్రింబవళ్లు కాపలా కాస్తూ అక్కడే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. దీంతో వారు ఇతర పనులు చేసుకునే అవకాశాన్ని కూడా కోల్పోతున్నారని పేర్కొన్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించడంతో పాటు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, తరుగులు, తేమ పేరుతో జరుగుతున్న దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు



## నూతన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

- సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి. ఉపసర్పంచ్ గురజాల బుచ్చిరెడ్డి.వార్డు సభ్యులు ఆవుల రాజశేఖర్.

**(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) మే 07**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో గెలిచినా 6నెలలలో చేస్తాం అని ఇచ్చిన హామీని నెరవేర్చిన 1వ వార్డు సభ్యులు ఆవుల రాజశేఖర్ మరియు సర్పంచ్ నల్ల నీరజ - సతీష్ రెడ్డి. గురువారం రోజున గొల్లపెల్లి మండల కేంద్రంలో 1వ వార్డులో సర్పంచ్, ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యుల సహకారంతో సందవేణి చిన్న వెంకన్న ఇంటి నుండి నల్ల స్వామి రెడ్డి ఇంటి వద్ద వరకు సీసి రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించడం జరిగింది. ఎన్నో సంవత్సరాలుగా గుంతలు, బురద మట్టితో ఇబ్బంది ఎదురుకొంటున్న వార్డు ప్రజల సమస్యను నెరవేర్చుడం జరిగింది. ఇందుకు గాను వార్డు ప్రజలు హర్షం వ్యకం చేస్తూ 1వ వార్డు సభ్యులు ఆవుల రాజశేఖర్ , సర్పంచ్ నల్ల నీరజ - సతీష్ రెడ్డి , ఉపసర్పంచ్ గురిజాల బుచ్చిరెడ్డి కి మరియు పాలకవర్గ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేయడం జరిగింది.



## ధాన్యం కొనుగోళ్లు వేగంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**(నాలకట్ల మధు ప్రజాతీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) మే 07**

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సర్దాపూర్ మార్కెట్ కమిటీ ఆవరణలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం రాశులు పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు వేగంగా పూర్తి చేయాలని, మిల్లులకు తరలించాలని సూచించారు. మిల్లర్లు హమాలీల సంఖ్య ను పెంచి వెంట వెంటనే ధాన్యం అన్ లోడింగ్ చేయాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. తనిఖీలో ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ నరసింహ, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, తహసీల్దార్ జయంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం నిల్వ సామర్థ్యాన్ని పరిశీలించిన కలెక్టర్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,మే 07(ప్రజాతీర్పు ):**

జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు, సేకరించిన ధాన్యాన్ని భద్రపరిచేందుకు అవసరమైన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం మామడ, లక్ష్మణచాంద మండలాల్లో పర్యటించిన కలెక్టర్, ధాన్యం నిల్వకు అందుబాటులో ఉన్న గోదాములు, రైస్ మిల్లులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మామడ మండల కేంద్రంతో పాటు లక్ష్మణచాంద మండలంలోని తిరుపెల్లి గ్రామంలో ఉన్న రైస్ మిల్లుల ఆవరణలను కలెక్టర్ తనిఖీ చేశారు. అక్కడి గోదాముల నిల్వ సామర్థ్యం, ధాన్యం భద్రత కోసం తీసుకుంటున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, మిల్లుల వద్ద సరిపడా టార్పాలిన్లు, ఇతర అవసరమైన వసతులు సిద్ధంగా ఉంచుకోవాలని మిల్లర్లకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే గోదాములకు తరలించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. నిల్వ సామర్థ్యం విషయంలో ఎటువంటి సమస్యలు రాకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని పేర్కొన్నారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, పౌర సరఫరాల శాఖ అధికారులు రాజేందర్, తహసీల్దార్ సరిత, అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## పేరుకే కొనుగోలు కేంద్రాలా ధాన్యం కొనుగోలు చేసేదేప్పుడు

**(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట )మే 7**



ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు పేరుకే ప్రారంభించారని, ఇప్పటికీ వడ్ల కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయిలో ప్రారంభం కాలేదని బీజేపీ దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి హరీష్ మండిపడ్డారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి దాదాపు 15 నుండి 20 రోజులు గడిచినా ఇప్పటికీ రైతుల వడ్లకు తూకం వేయడం లేదన్నారు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని, ఫోటోలకు ఫోజులు ఇవ్వడం తప్ప రైతులకు ఉపయోగపడే చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల వద్ద కుప్పలుగా ఉన్న వడ్ల రాశులు అకాల వర్షాలకు తడిసి రైతులకు భారీ నష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వడ్లను పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి రైతులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల పక్షాన బీజేపీ ఆధ్వర్యంలో తీవ్ర స్థాయిలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

# నకిలీ పత్తి విత్తనాల నిందితుల అరెస్టు

- 55 కేజీల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు
- ఇద్దరు నిందితుల అరెస్టు, పరారీలో సూత్రధారి
- నిందితుల వివరాలను వెల్లడించిన బెల్లంపల్లి ఏసిపి

**(వి,వెంకటేష్ ,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మే 7**



రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా మంచిర్యాల డిసిపి,ఏ.భాస్కర్ ఉత్తర్వుల మేరకు బెల్లంపల్లి ఏసిపి,కిరణ్ కుమార్, బెల్లంపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్. హనోక్ ఆదేశాలతో తాళ్ళగురిజాల పోలీస్ స్టేషన్ పరిధిలో తేది : 06.05.2026 రోజున నకిలీ పత్తి విత్తనాలను పట్టుకోవడం జరిగింది.కొండపల్లి రాజేశం, తండ్రి పోషం నివాసం పెరికపల్లి మరియు అట్మాపురం సురేష్ నివాసం నేన్నెల అనే ఇద్దరు వ్యక్తులు ప్రభుత్వ అనుమతి లేని నకిలీ పత్తి విత్తనాలు రైతులకి అమ్ముతున్నారని, ఇంట్లో అక్రమంగా నకిలీ పత్తి విత్తనాలు కలిగి ఉన్నారని వచ్చిన సమాచారం మేరకు, బెల్లంపల్లి మండల వ్యవసాయ అధికారి. ప్రేమ్ కుమార్,ని తీసుకొని, తాళ్ళగురిజాల ఎస్సై రామకృష్ణ, పెరికపల్లి గ్రామంలోని కొండపల్లి రాజేశం ఇంటికి వెళ్లి, ఇంటి ఆవరణలో తనిఖీ చేయగా ఒక సంచిలో ప్రభుత్వం అనుమతి లేని 29.5 కిలోల నకిలీ పత్తి విత్తనాలు దొరికినవి. తరువాత నెన్నెల గ్రామంలోని అట్మాపురం సురేష్ తండ్రి పోషం,యొక్క ఇంటికి వెళ్లి అతని ఇంటి ఆవరణలో తనిఖీ చేయగా ఇంటి వెనకాల పెరడులో 25.5 కిలోల నకిలీ పత్తి విత్తనాలు దొరికినవి. ఇట్టి పత్తి విత్తనాలను వారు ఆంధ్ర ప్రాంతానికి చెందిన కొటారు శ్రీనివాసరావు అనే వ్యక్తి వద్ద నుండి తక్కువ ధరకు తీసుకొని బెల్లంపల్లి, నేన్నెల చుట్టుపక్కల రైతులకి మోసపూరితంగా, మాయమాటలు చెప్పి ఎక్కువ దరకి అమ్మి డబ్బులు సంపాదిస్తున్నారు. పట్టుకున్న నకిలీ పత్తి విత్తనాలు మొత్తం 55 కిలోలు, వాటి విలువ దాదాపు 1,32,000/- రూపాయలు ఉంటుందని ఏసిపి కిరణ్ కుమార్ తెలిపారు. నకిలీ పత్తి విత్తనాలు వాడటం వల్ల భూమి యొక్క సారవంతం కోల్పోయి రానున్న రోజుల్లో పంట యొక్క దిగుబడి తగ్గే అవకాశాలున్నాయని అదే విధంగా ఈ విత్తనాలు వాడటం వల్ల పర్యావరణం పై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. గ్లైపోసిట్ నకిలీ విత్తనాలు వాడటం వల్ల రైతులకు చర్మ సంబంధిత వ్యాధులు కూడా వచ్చే అవకాశం ఉందన్నారు. అందువల్ల రైతులు ప్రభుత్వం సరఫరా చేసే పత్తి విత్తనాలను వాడాలని అదేవిధంగా లైసెన్సు అనుమతి పొందిన ఫెర్టిలైజర్ దుకాణాల్లో మందులను తీసుకొని రసీదును తప్పకుండా తీసుకోవాలని అన్నారు. రైతులు దళారుల మాయమాటలు నమ్మి ఈ నకిలీ విత్తనాల బారి నుండి మోసపోకుండా ఉండాలని మా పోలీసు శాఖ ఆధ్వర్యంలో కూడా అవగాహన కార్యక్రమాలను కూడా పెట్టడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా నకిలీ పత్తి విత్తనాలు ఉన్నట్లుగానే అమ్ముతున్నట్లుగాని సమాచారం తెలిస్తే తెలియజేయాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్,తెలిపారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్,హనోక్, ఎస్సై రామకృష్ణ, ప్రేమ్ కుమార్ మండల అగ్రికల్చరల్ ఆఫీసర్, సిబ్బంది పాల్గొన్నారు




## జిల్లాలో వేగంగా సాగుతున్న డిజిటల్ జనగణన ప్రక్రియ

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,మే 07(ప్రజాతీర్పు ):**

జిల్లాలో డిజిటల్ జనగణన-2027 ప్రక్రియ పకడ్బందీగా సాగుతోందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా వెల్లడించారు. గురువారం హైదరాబాద్ నుండి డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోలికేరి జనగణన - 2027 విధివిధానాలు, సంబంధిత అంశాలపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులకు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ విసి హాల్ నుండి ఆయన జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా నివేదికను వివరిస్తూ, జిల్లాలో ఇప్పటివరకు 93.844 శాతం స్వయం గణనపూర్తయిందని,ఇప్పటి వరకు 12897 విజయవంతంగా ముగిశాయని వివరించారు. జనగణన విధుల్లో పాల్గొనే సిబ్బంది శిక్షణపై ప్రత్యేక దృష్టి సారించి, జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేసిన 44 శిక్షణా బ్యాచ్‌లు వంద శాతం లక్ష్యాన్ని చేరుకున్నాయని వివరించారు. క్షేత్రస్థాయి నిర్వహణకు కీలకమైన 1551 హౌస్ లిస్టింగ్ బ్లాక్ డీమార్కేషన్ ప్రక్రియను ఆన్‌లైన్ పోర్టల్‌లలో వంద శాతం పూర్తి చేసినట్లు తెలిపారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు అవసరమైన కిట్ల పంపిణీ వేగంగా జరుగుతోందనీ తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, సి పి ఓ జీవరత్నం, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## వరి కొనుగోలు కేంద్రం ప్రారంబించిన ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్

**(కపిల్ వాగ్మరే సిఆర్ కే, ప్రజా తీర్పు భైంసా) మే 07**

నిర్మల్ జిల్లా ముధోల్ మండలంలోని తరోడా గ్రామంలో ఐకెపి,ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ గారు ప్రారంభించారు.ఈ సందర్భంగా రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతులకు అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,ఐకెపి సిబ్బంది, అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో ఏసీబీ అధికారులు మెరుపు దాడులు..!

**(భూక్య సందీప్, ప్రజాతీర్పు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా) మే 07**



: భద్రాచలం ఫారెస్ట్ డివిజన్ కార్యాలయం నందు ఏసీబీ నివసించిన మెరుపు దాడిలో ఒక రోడ్డు వేస్తుండగా కొన్ని చెట్లు కట్ కావడం తో వాటి గురించి కేసు నమోదు చేయకుండా ఉండేందుకు భద్రాచలం అటవీ శాఖ ఎఫ్ డి ఓ సుజాత రూ పది లక్షలు డిమాండ్ చేసి గురువారం రూ 3.5 లక్షలు లంచం తీసుకుంటు ఉండగా ఏసీబీ డి ఎస్పీ వై రమేష్ ఆధ్వర్యంలో ఆమెను, చర్ల ఇంచార్జ్ డి ఆర్ ఓ కృష్ణయ్య ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. చర్ల మండలం పూసుగుప్ప ప్రాంతం లో రోడ్డు వేస్తుండగా పొరపాటున చెట్లు దెబ్బ తిన్నాయి ఈ ఎపిసోడ్ లో ఎఫ్ డి ఓ సుజాత పది లక్షలు డిమాండ్ చేసి భద్రాచలం కార్యాలయం లో 3.5 లక్షలు లంచం తీసుకుంటు డి ఆర్ ఓ తో పాటు పట్టుబడ్డారు.గతం లో కూడా కొత్తగూడెం అటవీ అభివృద్ధి సంస్థ జిల్లా అధికారి మూడున్నర లక్షలు లంచం తీసుకుంటు పట్టుబడ్డారు అని అటవీ శాఖ లో అవినీతి పేరుకుపోయింది అంటూ.ఏసీబీ డి ఎస్పీ వై రమేష్ మీడియా సోదరులకు వెల్లడించారు.

## దగ్ధమైన ఈతవనాన్ని పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ విప్

**(కొమురవెల్లి మునిష్ ప్రజా తీర్పు జగిత్యాల జిల్లా) మే 7**



ఇటీవల జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం అంబర్పేట గ్రామంలో ప్రమాదవశాత్తు తాటి చెట్లు ఈత చెట్లు నిప్పు అంటుకొని దగ్ధం అవగా గురువారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు పరిశీలించారు.. ఈ సందర్భంగా గౌడ సంఘం వారిని ఘటనకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు..ఇలాంటి ఘటనలో జరగడం బాధాకరమని విచారణ వ్యక్తం చేశారు.

# వరదల సమయంలో సమర్థవంతమైన స్పందనకు అన్ని శాఖల సమన్వయం అవసరం

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,మే 07(ప్రజాతీర్పు ):**



రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వరదల నివారణ, విపత్తు నిర్వహణ చర్యలపై రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్ అధికారులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో రాష్ట్ర స్థాయి సమన్వయ సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎస్పీ జానకి షర్మిలతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లాలో వర్షాకాలానికి ముందస్తుగా చేపట్టాల్సిన చర్యలు, వరదల సమయంలో తక్షణ స్పందన, ప్రజల రక్షణ, సహాయక చర్యలు, అత్యవసర సేవల సమన్వయంపై విస్తృతంగా సమీక్షించారు. జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ఉన్న గ్రామాలు, చెరువులు, వాగులు, కాలువలు, రహదారుల పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.వర్షాకాల సన్నద్ధతలో భాగంగా నిర్మల్ జిల్లాలో జిల్లా స్థాయి ఫ్లడ్ మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ మాక్ ఎక్సర్‌సైజ్ ద్వారా వరదల సమయంలో తీసుకోవాల్సిన అత్యవసర చర్యలను ప్రాయోగికంగా అమలు చేసి శాఖల మధ్య సమన్వయాన్ని పరీక్షించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీరాజ్, ఇరిగేషన్, మున్సిపల్ పరిపాలన, విద్యుత్, గ్రామీణ నీటి సరఫరా శాఖలతో పాటు ఇతర అత్యవసర సేవల విభాగాలు పాల్గొంటాయని తెలిపారు. ప్రజల తరలింపు ప్రక్రియ, సహాయక శిబిరాల ఏర్పాటు, రక్షణ చర్యలు, కమ్యూనికేషన్ వ్యవస్థలు, అత్యవసర పరిస్థితుల్లో స్పందన విధానాలను సమగ్రంగా పరిశీలించనున్నట్లు వెల్లడించారు. అలాగే విపత్తుల సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అవసరమైన యంత్రాంగం, సిబ్బంది, పరికరాలను సిద్ధంగా ఉంచాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వరద ముప్పు ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ప్రజలకు ముందస్తు హెచ్చరికలు అందించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు బి వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, ఆర్ డి ఓ రత్న కళ్యాణి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అగ్గి రాజేసిన "కౌశిక్" ప్రెస్ మీట్

- కరీంనగర్లో గంగుల కార్యాలయం పై దాడి
- హుజురాబాద్ లోను ఉద్రిక్తత



**హుజురాబాద్ మే 7 (ప్రజాతీర్పు ప్రతినిధి )**

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఏది మాట్లాడినా వివాదమే.. ఆయన ఏం చేసినా సంచలనమే.. మొదటినుండి ఆయన తీరు అంతే. గురువారం కరీంనగర్ లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పెట్టిన ప్రెస్ మీట్ అగ్గి రాజేసింది. ఇటీవల బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కరీంనగర్లో పర్యటించారు. ఓ జువెలరీ షాప్ లో దోపిడీ దొంగలు బీభత్సం సృష్టించారని కరీంనగర్లో శాంతి భద్రతలు క్షీణించాయని, హోం మంత్రి బండి సంజయ్ ఇంటికి కూత వేటు దూరంలోనే జరిగితే ఏం చేస్తున్నారంటూ ఆయన విమర్శలు గుప్పించారు. దీనికి స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్.. కేటీఆర్ పై వ్యక్తిగత విమర్శలు చేశారు. దీనికి కౌంటర్ గా కౌశిక్ రెడ్డి గురువారం కరీంనగర్లో ప్రెస్ మీట్ నిర్వహించారు. బండి సంజయ్ పై పదునైన విమర్శలు చేయడం వివాదానికి దారి తీసింది. ప్రెస్ మీట్ అనంతరం కరీంనగర్ లోని గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయానికి వెళ్లిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై బిజెపి నేతలు దాడికి దిగారు. అక్కడ ఉన్న పూల కుండీలను పగలగొట్టారు. కౌశిక్ రెడ్డి వాహనాన్ని కూడా ధ్వంసం చేశారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి వారిని చెదరగొట్టారు. అనంతరం కౌశిక్ రెడ్డి పోలీసు భద్రత మధ్య హుజురాబాద్ లోని క్యాంపు కార్యాలయానికి చేరుకోగా.. ఇక్కడ కూడా ఉద్రిక్తత చోటుచేసుకుంది. బిజెపి నాయకులు కౌశిక్ రెడ్డి క్యాంపు కార్యాలయం పై దాడి చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో కౌశిక్ రెడ్డికి భద్రతను పోలీసులు పెంచారు. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

### కేటీఆర్ పై విమర్శలు చేస్తే సహించేది లేదు: కౌశిక్ రెడ్డి

తన పార్టీ నేత కేటీఆర్ పై వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేది లేదని, దమ్ముంటే గీత భవన్ చౌరస్తా వద్ద చర్చకు సిద్ధం కావాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సవాల్ చేశారు. కేటీఆర్ పై విమర్శలు చేసే అర్హత బండికి లేదని.. కెసిఆర్ పలుసార్లు ఎమ్మెల్యేగా గెలిచాడని.. కానీ బండి సంజయ్ గంగుల కమలాకర్ చేతిలో చిత్తుచిత్తుగా ఓడిపోయాడని, కరీంనగర్ స్మార్ట్ సిటీ గా అభివృద్ధి చేసింది బోయినపల్లి వినోద్ కుమార్, గంగుల కమలాకర్ అని అన్నారు. దమ్ముంటే.. అందరూ ఎమ్మెల్యేలు ఎంపీలకు డ్రగ్స్ టెస్ట్ చేయాలని, బండి కూడా తంబాకు డ్రగ్స్ కలుపుకొని తింటున్నాడని అందుకే ఆయన వెంట్రుకలు ఊడి పోయాయని ఆరోపించారు. భార్య మెడలో పుస్తెలు అమ్మి ఎన్నికల్లో పోటీ చేశానని చెప్పుకుంటున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ ఇటీవల జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 50 కోట్ల రూపాయలు ఎలా ఖర్చు పెట్టారని ప్రశ్నించారు. పట్టపగలు కరీంనగర్లో దోపిడి దొంగలు హోం మంత్రి ఇంటి సమీపంలోనే బీభత్సం సృష్టిస్తే ఆయన ఎందుకు పోలీసు అధికారులతో ఇప్పటివరకు రివ్యూ చేయలేదని ప్రశ్నించారు. మంత్రులు పొన్నం శ్రీధర్ బాబు లక్ష్మణ్ కుమార్ ఇప్పటివరకు ఎందుకు స్పందించలేదని అడిగారు. దోపిడీ జరిగి నాలుగు రోజులైనా ఇప్పటివరకు దొంగల్ని ఎందుకు పట్టుకోలేదని, ఇటీవల ఎల్ఎండి సమీపంలో హైదరాబాద్ కు చెందిన న్యాయవాది కాలిద్ ను గుర్తు తెలియని వ్యక్తులు ఉత్తరప్రదేశ్ కు చెందిన వాహనంలో వచ్చి బెదిరించారని, కరీంనగర్లో గన్ కల్చర్ ఎక్కువైందని, పోలీసు అధికారులు ఏం చేస్తున్నారని ఆయన తీవ్రంగా ప్రశ్నించారు. కరీంనగర్ సిపిని వెంటనే తొలగించాలని, కరీంనగర్లో భయభ్రాంతులకు గురవుతున్న వ్యాపారులు, ప్రజలకు, బ్యాంకులకు రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ బిజెపి కుమ్మకయ్యాయని అధికార పార్టీ కాంగ్రెస్ పదేపదే బి ఆర్ ఎస్ నాయకులను అరెస్టు చేస్తుందని అడ్డుకుంటుందని కానీ బిజెపి నేతలను బండి సంజయ్ ని ఎందుకు అరెస్టు చేయడం లేదని కౌశిక్ రెడ్డి ప్రశ్నించారు. వీఐపీ జోన్లో దోపిడీ జరిగిందని.. కోర్టు చౌరస్తాకు సమీపంలో జడ్జి నివాసం ఎదురుగా జరిగిందని, దొంగలు తాపీగా రెండు గంటలు ధర్మపురి వరకు సైకిల్ మోటార్లపై వెళ్లారని అయినప్పటికీ పోలీసులు ఎందుకు పట్టుకోలేకపోయారని ప్రశ్నించారు. పోలీసులు ఇంటలిజెన్స్ అధికారులు ప్రభుత్వం తమ వ్యక్తిగత సిబ్బందిపై తమపై నిఘా పెడుతున్నారు తప్ప దొంగలపై ఎందుకు నిఘా పెట్టడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులు నాలుక చీరేస్తాం అంటున్నారని కానీ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ నేతల నాలుకలను ప్రజలు చీరేస్తారని కౌశిక్ రెడ్డి హెచ్చరించారు. కరీంనగర్ను మరో ఉత్తర్ ప్రదేశ్ల బీహార్ల మారుస్తున్నారని, ఇక్కడికి గన్ కల్చర్ తీసుకువచ్చారని దుయ్యబట్టారు.



## మానేరువాగులో ఇసుక అక్రమ టెండర్ వెంటనే ఆపివేయాలి...

### సర్పంచ్ పట్నం అశ్విని శ్రీనివాస్

**(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట )మే 7**

పొత్తూరు గ్రామ పరిధిలోని బ్రిడ్జి దగ్గరి మానేరు వాగు , ఎల్ఎండి వరకు అక్రమంగా ఈరోజు ఒక కంపెనీకి చెందిన రెండు హితచి ప్రోక్లైన్లు ఇసుక తీయగా వాటిని రైతుల సహాయంతో అడ్డుకుని పంపించడం జరిగింది.రైతుల నోట్లో మట్టి కొట్టాలని చూస్తే ఊరుకునేది లేదు అని హెచ్చరించడం.జరిగింది.పొత్తూరు వాగులో ఇసుక మొత్తం తీస్తే రైతులకు బోర్లు ఎండి తీవ్రంగా నష్టపోతారు అని అందువల్ల ఉన్నత అధికారులు అనుమతులు ఇవ్వరాదని తెలిపారు.ఇప్పటికే స్థానిక అవసరాలకు పొత్తూరు గ్రామం నుండి ఇల్లంతకుంట మండలంలోని గ్రామాలకు కాకుండా ఇతర మండలాలకు కూడా ఇసుక అనుమతులు ఇవ్వడం వల్ల తీవ్రంగా నష్టం జరుగుతుంది.ఇతర మండలాలకు వారి మండల పరిధిలోనే అనుమతులు ఇవ్వాలని సర్పంచ్ పట్నం అశ్విని శ్రీనివాస్ ఈరోజు రైతుల సమక్షంలో తెలిపారు.ఇందులో రైతులు తదితరులు పాలుగోన్నారు.



## విద్యుత్ భద్రత అనేది కేవలం శాఖ బాధ్యత మాత్రమే కాదు...!

### అది ప్రతి పౌరుడి బాధ్యత....!!

**(భూక్య సందీప్, ప్రజాతీర్పు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా) మే07**

అశ్వాపురం ప్రజాపాలన... ప్రగతి ప్రణాళికలో భాగంగా మల్లెలమడుగు గ్రామంలోని రైతు వేదికలో జరిగిన విద్యుత్ భద్రత అవగాహన సదస్సులో అశ్వాపురం విద్యుత్ శాఖ ఏఈ మణిదీప్ అక్కడి రైతులు స్థానిక ప్రజలతో మాట్లాడుతూ భద్రత ప్రమాణాలపై పూర్తి అవగాహన ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని విద్యుత్ భద్రత అనేది కేవలం శాఖ బాధ్యత మాత్రమే కాదని అది ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. చిన్న నిర్లక్ష్యం కూడా తీవ్రమైన ప్రమాదాలకు దారి తీయవచ్చునన్నారు. విద్యుత్కు సంబంధించిన ఏ ప్రమాద సూచన గమనించినా ఆలస్యం చేయకుండా వెంటనే విద్యుత్శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం రోజు 24 గంటలు అందు బాటులో ఉండే టోల్ ఫ్రీ నంబర్ 1912కు వెంటనే సంప్రదించాలని వినియోగదారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది మరియు రైతులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




## బహిరంగ సభలో బీసీ లు ప్రధానమంత్రి మోడి ని నిలదీయాలి

### బీ ఎస్పి నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్

**హుస్నాబాద్ మే 07 ప్రజా తీర్పు**

మే10 న హైదరాబాదులో బీజేపీ నిర్వహిస్తున్న బహిరంగ సభకు విచ్చేస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ తన 13 సంవత్సరాల పరిపాలన కాలంలో బీసీలకు ఏమి న్యాయం చేశాడో మాట్లాడాలని పచ్చిమట్ల రవీందర్ గౌడ్ అన్నారు. బీసీ సమాజం మీద ప్రేమ ఉంటే బీసీ లకు చట్టసభలలో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పిస్తానని ప్రకటన చేయాలన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకుని వచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీల గురించి మాట్లాడాలని, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జనగణలో ఎస్సీ, ఎస్టీల జనాభా మాత్రమే లెక్కిస్తాం, బీసీల ప్రస్తావన ఉండదు, బీసీల జనాభా లెక్క చేయము అని మోడీ సర్కార్ చెబుతుంది. జనగణలో భాగంగా విచారణ అధికారులు అడిగే 36 ప్రశ్నలలో బిసి కులాల ప్రస్తావనే లేదు. బీసీ కులాల గురించి అడగనప్పుడు రాజకీయంగా,ఉద్యోగ పరంగా, ఆర్థికంగా బీసీ సామాజిక కులాలు ఏ స్థితిలో ఉన్నారని, వారి యొక్క వెనకపాటు తనం ఎంతవరకు ఉన్నది ఎట్లా తెలుస్తుందని అన్నారు. బీసీ కులాల లెక్కలు చేస్తే తమ వాటా సంగతి ఏమిటని తిరగబడతారని భయంతో బీసీ జనాభా లెక్కలు చేయకుండా మోదీ ప్రభుత్వం తప్పించుకుంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం రూ. 90 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టి దేశ జనాభాలో సగం ఉన్న బీసీలకు కనీసం రూ.15 లక్షల కోట్ల బడ్జెట్ పెట్టవలసి ఉన్న కూడా ఎటువంటి ప్రాధాన్యత బీసీలకు ఇవ్వకుండా అన్యాయం చేశారు. 50 శాతం ఉన్న బీసీలకు కేంద్ర మంత్రిత్వ శాఖలో ప్రత్యేక బీసీ శాఖ మంత్రి ఉండాలని బీసీ సమాజం విజ్ఞప్తి చేసిన పట్టించుకున్న పాపాన పోలేదు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో ఉన్న27% రిజర్వేషన్లు అమలు కావడం లేదు. బీసీల సామాజిక, ఆర్థిక విద్యా,వెనుకబాటుపై మండల కమిషన్, రోహిణి కమిషన్ లు ఇచ్చిన నివేదికలను ఇంకా ఎప్పుడు ఇంప్లిమెంటేషన్ చేస్తారని ప్రశ్నించారు. బీసీల సమస్యలు పట్టించుకోకపోతే వచ్చే ఎన్నికలలో మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించడం ఖాయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దేగల వెంకటేష్, వేల్పుల రాజు. సుధాకర్, ఎలగందుల శంకర్, రాంబాబు తదితరులు ఉన్నారు.



## మోదీ బహిరంగ సభకు తరలిరండి

### బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్

**హుస్నాబాద్ మే 07 ప్రజా తీర్పు**

హుస్నాబాద్ పట్టణంలోని శిశు మందిర్ పాఠశాలలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు అధ్యక్షతన "మోదీ బహిరంగ సభ సన్నాహక సమావేశం" నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ , మోదీ బహిరంగ సభ జిల్లా ప్రభారీ రంజిత్ మోహన్ హాజరై, దిశానిర్దేశం చేశారు. అనంతరం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ.... భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశం అభివృద్ధి చెందుతుందని, ప్రపంచంలోనే భారత్ ను విశ్వగురువు స్థానంలో ఉంచడానికి నరేంద్ర మోదీ కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ నెల 10 వ తేదీన తెలంగాణ రాష్ట్రానికి రూ.7 వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి వస్తున్న శుభ సందర్భంగా భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హుస్నాబాద్ పట్టణంలోని, నియోజకవర్గ వ్యాప్తంగా భారీ జనసమీకరణకు పని చేస్తున్నామని, ప్రజలందరూ మోదీ బహిరంగ సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఇటీవల జరిగిన 5 రాష్ట్రాల్లో బీజేపీ 3 రాష్ట్రాల్లో బీజేపీ ప్రభంజనం సృష్టించిందని, బెంగాల్ లాంటి రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ డబుల్ సెంచరీ చేసి, అధికారంలో రావడం గొప్ప మార్పు అని అన్నారు. అంత్యోదయే లక్ష్యంగా దేశంలో రైతులు, యువకులు, పేదవారి అభివృద్ధి ధ్యేయంగా నరేంద్ర మోదీ గారు పనిచేస్తున్నారన్నారు. మూడవ సారి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటి సారి నరేంద్ర మోదీ తెలంగాణ రాష్ట్రానికి విచ్చేస్తున్నారని, ప్రజలందరూ ఘనంగా మోదీ కి స్వాగతం పలికేందుకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకులు, మోదీ బహిరంగ సభ టౌన్ ఇంచార్జీ కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, సెన్సార్ బోర్డు మెంబర్ లక్కి రెడ్డి తిరుమల, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తోట స్వరూప, పట్టణ ఉపాధ్యక్షులు వేల్పుల నాగార్జున్, బోడిగే వెంకటేష్, కార్యదర్శి అకోజు అరుణ్ కుమార్, కోశాధికారి బుర్ర రాజు, మహిళా నాయకురాలు లకవత్ శారద, గౌరవేని మణెమ్మ, శక్తి కేంద్ర ఇంచార్జీ నారోజు నరేష్, బీజేపీ సీనియర్ నాయకులు కవ్వ వేణు గోపాల్ రెడ్డి, కాయిత అరుణ్ రెడ్డి, బొనగిరి రవి, తోట సమ్మయ్య, వరియోగుల అనంతస్వామి, కాదాసు నర్సయ్య, అశాడపు శ్రీనివాస్, నాయకులు జేరుపోతుల ఎల్లయ్య, వెల్దండి వెంకటరమణ,ఎర్రబెల్లి ప్రశాంత్, దొంతరబోయిన సాంబరాజు, గౌరవేని తిరుపతి, ఎల్కపల్లి నవీన్, నాయకులు పాల్గొన్నారు.



## గాగిల్లాపూర్ లో హనుమాన్ హోమం

**(కొప్పరపు) రాజిరెడ్డి ప్రజాతిర్పు ప్రతినిధి బెజ్జంకి) మే 07**

మండలంలోనిగాగిల్లాపూర్ గ్రామంలో ఆలయ ప్రధాన పూజారి కాచం వెంకటేషం ఆధ్వర్యంలో హనుమాన్ టెంపుల్ గురువారం ఆంజనేయ స్వామి భక్తులు హోమం నిర్వహించారు. స్వామి వారికీ ప్రత్యేక పూజ, పంచామృత అభిషేకం, నవగ్రహ పూజ, స్వామివారి అష్టోత్తర శతనామాలు పూజ నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాద స్వీకరించారు. కాచం వెంకటేష్ దంపతులు స్వాములకు అన్న ప్రసాద విధారణ చేశారు. ఎర్రల రాజు హనుమాన్ భక్త స్వాములు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ

**మంథని, మే 07(ప్రజాతీర్పు)**



పెద్దపల్లి జిల్లా 108 కో - ఆర్డినేటర్ జంపాల కుమారస్వామి మంథనిలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రం ఆవరణలో 108 అంబులెన్స్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గత కొది రోజులుగా మంథని డివిజన్లో అందిస్తున్న వైద్య సేవలు, అంబులెన్స్లోని వైద్య పరికరాలు, ఔషధాల లభ్యత, సిబ్బంది పనితీరు, పలు రికార్డులను పరిశీలించారు. సేవల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అత్యవసర కేసులు వచ్చిన వెంటనే స్పందించాలని, సమయస్ఫూర్తితో సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. రోడ్డు ప్రమాదాలు, గర్భిణీల ప్రసవ సమయ అత్యవసర పరిస్థితులు, వేసవి కాలంలో పెరుగుతున్న వడదెబ్బ కేసుల నేపథ్యంలో ప్రజలు 108 అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ కొంక సాగర్, పైలెట్ హబీబ్ పాల్గొన్నారు.

# ఆసుపత్రులు,డయాగ్నస్టిక్ సెంటర్లకు అనుమతులు తప్పనిసరి

### నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : జిల్లా కలెక్టర్ అంకిత్

**(భూక్య సందీప్, ప్రజాతీర్పు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా) మే 07**




ప్రీ కాన్సెప్షన్ అండ్ ప్రీ నేటల్ డయాగ్నస్టిక్ టెక్నిక్స్ (పీసీపీ ఎన్ డీటీ) చట్టం, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ అమలుపై జిల్లాస్థాయి సమీక్ష సమావేశం గురువారం జిల్లా కలెక్టర్ అంకిత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్లు, స్కానింగ్ కేంద్రాలు, ల్యాబ్ల నిర్వహణ, అనుమతులు, నిబంధనల అమలుపై సమావేశంలో సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రుల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్కు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ఆసుపత్రులు, ల్యాబ్లపై కఠిన చర్యలు తీసుకుని అవసరమైతే సీజ్ చేయాలని సూచించారు. అనుమతులు లేకుండా లేదా నిబంధనలు పాటించకుండా నిర్వహిస్తున్న డయాగ్నస్టిక్ సెంటర్లు, స్కానింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు.వైద్యశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లలో ఉన్న లోపాలను గుర్తించి వారికి తగిన సూచనలు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలు, నిబంధనలు పాటించని సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే సీజ్ చేయాలని స్పష్టం చేశారు.డయాగ్నస్టిక్ సెంటర్లలో పరీక్షల ధరల పట్టిక తప్పనిసరిగా ప్రదర్శించాలని, ప్రజల నుంచి అధిక ధరలు వసూలు చేయకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అలాగే ప్రతి సంస్థలో రిజిస్ట్రేషన్ పత్రాలు, అనుమతులు, అర్హత కలిగిన సిబ్బంది వివరాలు అందుబాటులో ఉండాలని తెలిపారు.అర్హతలు లేకుండా వైద్యం నిర్వహిస్తున్న ఆర్ఎంపీ వైద్యులపై కూడా ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. అర్హతలకు మించి వైద్య సేవలు అందిస్తున్నట్లు గుర్తించినట్లయితే సంబంధిత ఫస్ట్ ఎయిడ్ సెంటర్లను వెంటనే సీజ్ చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో అక్రమ వైద్య సేవలను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రీ కాన్సెప్షన్ అండ్ ప్రీ నేటల్ డయాగ్నస్టిక్ టెక్నిక్స్ చట్టాన్ని జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేయాలని, గర్భ లింగ నిర్ధారణ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఎటువంటి ఉపేక్ష ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు. స్కానింగ్ సెంటర్ల రికార్డులు, రిజిస్టర్లు, ఫారమ్లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.సమావేశంలో భాగంగా రెన్యువల్ కోసం వచ్చిన 46 దరఖాస్తులను కమిటీ పరిశీలించింది. వైద్యశాఖ అధికారులు చెక్ లిస్ట్ ఆధారంగా అన్ని ఆసుపత్రులు, ల్యాబ్లు, డయాగ్నస్టిక్ సెంటర్లు ప్రభుత్వ నిబంధనలు పాటించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన,జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్, , పాల్వంచ డి.ఎస్.పి సతీష్ కుమార్, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాసరావు, ఎన్జీవో ప్రోగ్రామ్ ఆఫీసర్ సంజీవరావు, డాక్టర్ రాందాస్, డాక్టర్ హరీష్, డిప్యూటీ డీఎంహెచ్వో నాగలక్ష్మి, బేబీ హెల్త్ ఎడ్యుకేటర్, జూనియర్ అసిస్టెంట్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## కొంపల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీమతి లావణ్య ని ఈరోజు కొంపల్లి మాజీ సర్పంచ్

**కొంపల్లి మే 7 ( ప్రజా తీర్పు )**

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జెమ్మి దేవేందర్ ఆధ్వర్యంలో కొంపల్లి డివిజన్, దూలపల్లి డివిజన్, సాయిబాబా నగర్ డివిజన్, సుభాష్ నగర్ డివిజన్‌లలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ నాలుగు డివిజన్‌లలోని ముఖ్య ప్రజా సమస్యలను డిప్యూటీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రాలు సమర్పించడం జరిగింది. ప్రజలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ లేబర్ సెల్ అధ్యక్షుడు కావలి గోపాల్ ముదిరాజ్, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా లేబర్ సెల్ ప్రధాన కార్యదర్శి ఉప్పేందర్ రెడ్డి , కొంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ కావలి నవీన్ ముదిరాజ్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఖదీర్ పాషా,ఎర్రోళ్ల కృష్ణ, డప్పు నరేందర్,జెమ్మి భాస్కర్,శశిధర్ ,యూఎంసీ కాలనీ అధ్యక్షుడు అంజనేయులు, భాస్కర్, బాలూ,ప్రవీణ్,బైరీ భాస్కర్ గౌడ్ ,చంద్రశేఖర్ , శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు వివిధ కాలనీల అధ్యక్షులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో గాయపడిన నల్ల వెంకట్ రెడ్డిని పరామర్శించిన కటారి.

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) మే 07**

జగిత్యాల్ జిల్లా గొల్లపెల్లి మండలం కేంద్రంలో ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదానికి గురైన ఏన్వీఆర్ కన్వెన్షన్ హల్ యజమాని నల్ల వెంకట్ రెడ్డి గారిని పరామర్శించి, తన ఆరోగ్యం పరిస్థితి అడిగి తెలుసుకున్న మాజీ జడ్పీటీసీ, మాజీ ఎంపీపీ, మాజీ సింగిల్ విండో చైర్మన్, మాజీ గ్రంథాలయ చైర్మన్, జిల్లా సీనియర్ నాయకులు కటారి చంద్రశేఖర్ రావు ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి, 1్ర వార్డు సభ్యులు ఆవులు శేఖర్, కిష్టంపేట రమేష్ రెడ్డి, నవీన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు..



## బీర్పూర్ మండలంలో ధాన్యం కొనుగోళ్లలో జాప్యం:

### అకాల వర్షంతో ముద్దైన అన్నదాతల ఆశలు

**బీర్పూర్, మే 7 ప్రజా తీర్పు**

బీర్పూర్, మండలంలో ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి బీర్పూర్ మండల రైతులు నరకయాతన పడుతున్నారు. గత 20 రోజులుగా ఐకేపీ, పిఏసిఎస్ కేంద్రాల్లో ధాన్యం కుప్పలు పేరుకుపోయినా, అధికారులు కొనుగోళ్లు చేపట్టకపోవడంతో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అధికారుల నిర్లక్ష్యం - అకాల వర్షం దెబ్బ:ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారంభించకపోవడం, రైస్ మిల్లులకు ధాన్యం తరలింపులో జాప్యం, గోదాముల్లో నిల్వ సౌకర్యాలు లేకపోవడం వంటి కారణాలతో కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయి. తాజాగా కురిసిన అకాల వర్షాలతో కల్లాల్లోని ధాన్యం, మక్కలు, జొన్నలు తడిసి ముద్దయ్యాయి. “సంచులు లేవు.. లేబర్ లేరు” అంటూ అధికారులు చెబుతున్న సాకులు తమ పాలిట శాపంగా మారాయని రైతులు ఆవేదన చెందుతున్నారు.రైతుల డిమాండ్లు:వెంటనే కొనుగోళ్లు: వడ్లతో పాటు మక్కలు, జొన్నలను ప్రభుత్వం తక్షణమే సేకరించాలి.దోపిడీ అరికట్టాలి: తేమ, తరుగు పేరుతో రైస్ మిల్లర్లు చేస్తున్న దోపిడీని అరికట్టి, గిట్టుబాటు ధర కల్పించాలి.రవాణా వేగవంతం: లారీలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి.పగలు, రాత్రి కల్లాల్లోనే కాపలా ఉంటూ ఇతర పనులకు కూడా వెళ్లలేక పోతున్నామని, ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే భారీ ఎత్తున ఆందోళన చేస్తామని బీర్పూర్ డిమాండ్ చేశారు మండల రైతులు వెంటనే కొనాలని డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై కార్యకర్తల దాడి అమానుషం

- దాడి చేసిన దుండగులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి
- హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల

**హుస్నాబాద్ మే07 ప్రజా తీర్పు**



కరీంనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై బీజేపీ కార్యకర్తలు దాడికి పాల్పడడం అమానుషమైన చర్య అని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ తీవ్రంగా ఖండించారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై డ్రగ్స్ అంటూ అనేక ఆరోపణలు చేస్తున్న బీజేపీ, కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలను ఖండిస్తూ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను అపార్థం చేసుకొని దాడికి పాల్పడ్డారని అన్నారు. కార్యాలయం పై దాడి చేయడంతో పాటు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వాహనాన్ని ధ్వంసం చేశారన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఇలాంటి చర్యలకు పాల్పడడం వారి నియంతృత్వ ధోరణికి నిదర్శనం అన్నారు. ఏమైనా ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలి తప్ప ఇలాంటి భౌతిక దాడులకు పాల్పడడం ప్రజాస్వామ్య వ్యవస్థకే ముప్పు అన్నారు. క్యాంపు కార్యాలయం పై దాడి చేయడంతో పాటు ఎమ్మెల్యే వాహనాన్ని ధ్వంసం చేసిన దుండగులపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిచో బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజలు బీజేపీ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక.రైతువారం వ్యవసాయ.యాంత్రిక శక్తి. విద్యుత్ ప్రదాత

**బీర్పూర్, మే 7 ప్రజా తీర్పు**



బీర్పూర్. మండలంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు మరియు ప్రజాపాలన ప్రణాళిక రైతు వారం వ్యవసాయ యాంత్రిక శక్తి కార్యక్రమాన్ని బీర్పూర్ గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పొలాస పరిశోధన స్థానం శాస్త్రవేత్త డా.కే. రామక్రిష్ణ మాట్లాడుతూ మార్కెట్లో డిమాండ్లో ఉన్న వరి రకాల సాగు పై,తక్కువ యూరియా వాడకం, పంటల మార్పిడి, ప్రకృతి వ్యవసాయం, నిర్దేశించిన పురుగు, తెగుళ్ల, కలుపు మందుల వాడకం లో, సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించి, పచ్చిరొట్ట పంటల సాగు, నేల ఆరోగ్యం ,అలాగే వరి పంట కోసిన తర్వాత పంట అవశేషాలు కాల్చకుండా నేలలో కలియదున్నటం వంటి వివిధ అంశాల పై రైతులకు అవగాహన కల్పించటం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ద్వారా అందించే వివిధ రకాల సబ్సిడీ అంశాలు మరియు ఆయిల్ పామ్ పంట యొక్క ఆవశ్యకత పంటకు ప్రభుత్వం అందించే సబ్సిడీ గురించి రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి తిరుపతి రైతులు ఖరీఫ్ సీజన్లో తీసుకోవాల్సిన పలు పంటల సాగు జాగ్రత్తల పైన అవగాహన కల్పించడం జరిగింది అలాగే మట్టి ఆరోగ్య యాజమాన్యం తీసుకోవలసిన జాగ్రత్తలు మట్టి పరీక్ష చేయించుకోవడం అనుగుణంగా ఎరువుల వాడకం చేపట్టడం పచ్చి రొట్టె ఎరువుల లాంటి వాటిని సాగు చేసి భూసారాన్ని పెంచాలని రైతులని కోరారు సమగ్ర పోషక యాజమాన్యం పైన ఎరువుల సమతుల్య వినియోగం పైన సేంద్రియ ఎరువుల ప్రోత్సాహం పైన సూక్ష్మ పోషకాల అవసరాల మీద పంటల మార్పిడి ఉపయోగాల పైన రైతులకు అవగాహన కల్పించడం జరిగింది అలాగే నానో యూరియా నానో డి ఏ పి లాంటి ఎరువుల వినియోగం అవగాహన కల్పించడం జరిగింది ప్రకృతి వ్యవసాయం పట్ల రైతులు అవగాహన పెంచుకొని నేల ఆరోగ్యం మరియు రైతు ఆరోగ్యం మెరుగుపరచుకోవాలని రైతులను కోరారు సన్న రకం వరి వంగడాల సాగు ప్రోత్సాహం పైన వరి సన్న రకానికి ప్రభుత్వం ఇస్తున్నటువంటి అనువుగా ఉండేటువంటి కోరా కోరారు బీపీటీ 5204 ఆర్ఎన్ఆర్ 15 0 4 8 కేఎన్ఎమ్ 16 38 జేజియన్ 17 98 జై శ్రీరామ్ హెచ్ఎంటి సోనా లాంటి రకాలను సాగు చేయాలని రైతులను కోరారు యూరియా బుకింగ్ యాప్ పైన రైతులకు అవగాహన కల్పించడం జరిగింది పంట అవశేషాలను కాల్చకూడదని తద్వారా భూసార నష్టం మరియు వాయు కాలుష్యం రైతులకు ఉపయోగపడే నేలలో ఉన్నటువంటి సూక్ష్మజీవులన్నీ నాశనం అవుతాయని వాటిని జీవవైవిధ్య నష్టానికి కారకులం కాకూడదని రైతులకు విజ్ఞప్తి చేయడం జరిగింది.రైతు సంక్షేమ పథకాల గురించి. భూసార పరీక్షలు.ప్రకృతి వ్యవసాయం ఎరువుల వాడకం యూరియా బుకింగ్ అప్ సన్నరకాలు ఇలా పలు అంశాల పై ఈ కార్యక్రమంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు శిరీష,వినోద్ , హెచ్ ఈఓ రాజేష్, రాజేష్,ఎలెక్ట్రిక్ సిటీ ఏఈ శ్రీనివాస్ లైన్మెన్లు సర్పంచ్ ఉపసర్పంచ్ ప్రజాప్రతినిధులు ,క్లస్టర్ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## కన్నీరు పెడుతున్న 'అన్నదాత': ఆకాశానికి చిల్లు.. అధికారుల కళ్లు మూత!

**(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) మే 07**



రుతుపవనాల రాక కంటే ముందే విరుచుకుపడుతున్న అకాల వర్షాలు రైతన్నను నిలువునా ముంచుతున్నాయి. ఆరుగాలం కష్టపడి పండించిన పంట, చేతికి వచ్చే తరుణంలో నీటిపాలవుతుంటే.. “అయ్యా.. కాపాడండి” అని వేడుకుంటున్నా అధికారుల్లో చలనం లేకపోవడం గమనార్హం. రోడ్లపైనా, కల్లాల్లోనూ కుప్పలు పోసిన వడ్లు వర్షానికి తడిసి ముద్దవుతుంటే, ఆ ధాన్యం కుప్పలే రైతులకు కన్నీటి కుప్పలుగా మారుతున్నాయి.

**అధికారుల నిర్లక్ష్యం – రైతుల నరకం**

ప్రభుత్వం గొప్పలు చెబుతున్నా, క్షేత్రస్థాయిలో కొనుగోలు ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. గంటల వ్యవధిలో జరగాల్సిన కొనుగోలు, రోజుల తరబడి సాగదీయడం వల్లే నేడు ఈ పరిస్థితి దాపురించింది. ఆకాశం మేఘావృతమై వర్షం కురుస్తున్నా, కనీసం టార్పాలిన్లు కప్పే నాథుడు లేడు. తడిసిన ధాన్యాన్ని చూపిస్తూ “తేమ శాతం” పేరుతో మిల్లర్లు, అధికారులు రైతులను వేధించడం ఎంతవరకు సమంజసం? ప్రశ్నార్థకంగా మారిన అన్నదాత బతుకు

**ముంచుతున్న వర్షం:** ఒక్కసారి ధాన్యం తడిస్తే రంగు మారుతుందని, మొలకలు వస్తాయని రైతు గుండె గుభేల్ మంటోంది.

**తీరని నిరీక్షణ:** వారాల తరబడి కొనుగోలు కేంద్రాల వద్దే తిండి, నిద్ర మాని కాపలా కాస్తున్నా గింజ కూడా కదలడం లేదు.

**పెట్టుబడి హాంఫట్:** అప్పులు తెచ్చి పండించిన పంట కళ్లముందే కొట్టుకుపోతుంటే, ఆ అప్పులు ఎలా తీర్చాలో తెలియక రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. తక్షణమే స్పందించండి! ఇప్పటికైనా ఉన్నతాధికారులు మొద్దునిద్ర వీడాలి. ఏసీ గదుల్లో నుంచి బయటకు వచ్చి, తడిసిన ధాన్యం కుప్పల వద్ద రైతు పడుతున్న ఆవేదనను చూడాలి.యుద్ధప్రాతిపదికన ధాన్యం సేకరణ చేపట్టాలి.తడిసిన ధాన్యాన్ని ఎటువంటి నిబంధనలు లేకుండా మద్దతు ధరకే కొనుగోలు చేయాలి. రైతులను ఆదుకోవడంలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలి. “పంట పండించేటప్పుడు చెమట చిందించిన రైతు.. ఇప్పుడు పంటను అమ్ముకోవడానికి కన్నీరు చిందిస్తున్నాడు. ఈ పాపం ఎవరిది?” అని అన్నదాతలు నిలదీస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయకపోతే రైతు ఆగ్రహానికి గురికాక తప్పదు!



## కొనుగోలు కేంద్రాలను రైస్ మిల్లులను తనిఖీ చేసిన రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

**(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట) మే 7**

మండలంలోని పెద్దలింగాపూర్ ఆనంతారం రామోజీపేట గ్రామాల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు వేగవంతం చేసి లోడింగ్ త్వరగా చేయాలనీ అధికారులకు పలు సూచనలు చేశారు అనంతరం తాళ్లపల్లి రాజ రాజేశ్వర, చింతకుంట పల్లి లక్ష్మి సాయి రైస్ మిల్లులను తనిఖీ చేసి లోడింగ్ తో వచ్చిన లారీలను వెంటనే అనలోడింగ్ చేయాలనీ ఎక్కువ గా హమాలీలను ఉపయోగించుకోవాలని మిల్లర్లకు సూచించారు ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ గడ్డం నగేష్ తో పాటు అధికారులు పాల్గొన్నారు.



## బోడుప్పల్ శ్రీ చైతన్య పాఠశాలలో పదవ తరగతి సక్సెస్ మీట్

**బోడుప్పల్, మే 7 (ప్రజాతీర్పు)**

బోడుప్పల్‌లోని తెలంగాణ శ్రీ చైతన్య పాఠశాలలో పదవ తరగతి ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల కోసం సక్సెస్ మీట్ ఘనంగా నిర్వహించారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులతో కలిసి పాఠశాల ఆవరణలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు, మెడల్స్ అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి విద్యార్థుల విజయాన్ని ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఏజీఎం వీర రహమాన్ మాట్లాడుతూ, విద్యార్థులు సాధించిన ఈ విజయాన్ని కొనసాగిస్తూ ఉన్నత చదువుల్లో కూడా ఇదే స్థాయిలో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. అలాగే ఉపాధ్యాయుల అవిరళ కృషి, తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేందర్, అకాడమిక్ కోఆర్డినేటర్ రమేష్, డీన్ దీపక్, సి బ్యాచ్ ఇంచార్జ్ నరేష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కరీంనగర్ నగర రూపురేఖలు మార్చే దిశగా అడుగులు

- అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద సమగ్ర అభివృద్ధి ప్రతిపాదనలకు ఆమోదం
- 1,150 కోట్ల అభివృద్ధి ప్రణాళికలతో కరీంనగర్‌ను రాష్ట్రంలోనే మోడల్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- మేయర్ కొలగాని శ్రీనివాస్

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) మే 7**




కరీంనగర్ నగరాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అత్యాధునిక నగరంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద రూ. 1,150 కోట్ల విలువైన సమగ్ర అభివృద్ధి ప్రతిపాదనలను సిద్ధం చేసినట్లు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. ఈ ప్రతిపాదనలపై చర్చించి ప్రభుత్వానికి పంపించేందుకు నగరపాలక సంస్థ కార్యాలయంలో అత్యవసర సర్వసభ్య సమావేశం నిర్వహించగా, సభలో సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతు “కరీంనగర్ నగరం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో భవిష్యత్ తరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించడం అత్యవసరం. ట్రాఫిక్ సమస్యలు, డ్రైనేజీ, తాగునీరు, రోడ్లు, సుందరీకరణ, స్మార్ట్ సిటీ తరహా అభివృద్ధి వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని ఈ ప్రతిపాదనలు రూపొందినట్టు పేర్కొన్నారు. కరీంనగర్‌ను తెలంగాణలోనే ఆదర్శ నగరంగా నిలపడం మా లక్ష్యం” అని తెలిపారు.

**ప్రధాన ప్రతిపాదనలు ఇవే**

నగరంలోని ప్రధాన రహదారుల విస్తరణ, ఆధునీకరణ ఆధునిక డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం, ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి జంక్షన్ అభివృద్ధి పనులు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్, స్టార్మ్ వాటర్ లైన్లు, స్మార్ట్ వీధి దీపాలు, గ్రీన్ కారిడార్లు చెరువుల అభివృద్ధి, నగర సుందరీకరణ. పార్కులు, వాకింగ్ ట్రాక్‌లు, ప్రజా వినియోగ వసతులు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా సమగ్ర పట్టణ ప్రణాళిక. పార్టీలకతీతంగా నగర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రతిపాదనలకు మద్దతు తెలిపిన కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, అధికారులకు మేయర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పారదర్శకంగా అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా పట్టణాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత లభిస్తోందని, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో ఆ అవకాశాలను కరీంనగర్‌కు తీసుకురావడమే తమ లక్ష్యమని మేయర్ పేర్కొన్నారు. నగరానికి అవసరమైన ప్రతి రూపాయి నిధిని సాధించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. త్వరలోనే ప్రభుత్వ అనుమతులు ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించి, అనుమతులు పొందిన వెంటనే యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని మేయర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎక్సైజ్ శాఖ అసలు ఉన్నదా...?






- ఉంటే మద్యం సిండికేట్ పై పలు వార్తలు వచ్చి ఎందుకు చర్యలు తీసుకోవటం లేదు..?
- ఎవరిని చూసుకుని వాళ్లు విచ్చలవిడిగా మద్యం సిండికేట్ నిర్వహిస్తున్నారు..
- ప్రతి క్వార్టర్ సీసాపై సిండికేట్ పేరుతో 20రూ అధిక వసూళ్లు.
- సిండికేట్ యాజమాన్యానికి జిల్లా ఎక్సైజ్ శాఖ సహకరిస్తుందా..?
- పత్రికా మీడియా మిత్రులు పలు వార్తలు చిత్రీకరించి సమాచారం ఇచ్చిన ఎందుకు పట్టించుకోవడం లేదు.

**(భూక్య సందీప్, ప్రజాతీర్పు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా) మే 07**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం పరిధిలో ఉన్నటువంటి మూడు వైన్ షాప్ దుకాణాలు మద్య ప్రజలకు పెనుబారం లాగా మారారు. అధికారకంగా మూడు చోట మద్యం దుకాణాలు ఉండగా అవి పేరుకే. మూడు మధ్యందుకాణాలు సిండికేట్ గా మారి 2 చోట్ల అసలు షాపులే తెరవకొండ ఆ షాపులకి రావాల్సిన మద్యం మొత్తం మొలకపాడు ఒకటో నెంబర్ షాపు వద్ద ఉంచి మద్యం సిండికేట్ నిర్వహిస్తున్నారు. అదే కాకుండ ప్రతి క్వార్టర్ సీసాపై ప్రతి బీరు సీసాపై 20 నుంచి 30 రూపాయలు అధిక ధరలతో వసూళ్లు చేస్తున్నారు. మద్యం ప్రియులు ఎంతో ఆశగా మద్యాన్ని సేవిద్దాం అని వైన్ షాపుల వద్దకు వెళ్తే వాళ్ళ జోబుకి చిల్లు పెట్టి వాళ్ల జేబులు నింపుకుంటున్నారు. పలుమార్లు స్థానికులు మధ్యప్రియులు పత్రిక సోదరులు ఎక్సైజ్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ఎక్సేంజ్ శాఖ అధికారులకు పలు అనుమానాలు వచ్చే వ్యవధిలో వారికి ముడుపుల రూపంలో అందుతున్నాయని మధ్య ప్రియులు చర్చించుకుంటున్నారు.

### అన్ని బ్రాండ్లు బెల్ట్ షాపులోనే......!

చెప్పులకు సిండికేట్ మాఫియాతో వైన్ షాపులో దొరకని బ్రాండ్లు బెల్ట్ షాపులోని దర్శనమిస్తున్నాయి. మధ్యతరగతి రోజువారి కార్మికులు అధికంగా సేవించే మద్యం బెల్ట్ షాపులోనే ఒక్కో క్వార్టర్పై 60 నుండి 80 రూపాయలు అధికంగా అమ్ముతున్న ఎక్సైజ్ శాఖ చూసి చూడనట్టు ఎవరు ఇస్తుంది. అంతేకాకుండా గుడి బడి అంటూ ఏ తేడా లేకుండా విద్యాసంస్థల అతి సమీపంలో దేవాలయాల పక్కనే బెల్ట్ షాపులు విచ్చలవిడిగా నిర్వహిస్తున్న పట్టించుకునే నాధుడే లేరని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణకి సరిహద్దుగా ఉన్న దుమ్ముగూడెం మండలంలో చత్తీస్గడ్ ఒరిస్సా నుండి నాసిరకపు జీరో సరుకు దుమ్ముకోవడానికి తలలి వస్తుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కల్తీ మద్యం సేవించి మందుబాబుల ఆరోగ్యం క్షీణిస్తున్న సిండికేట్ మీద ఉన్న ప్రేమతో ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్టే వివరిస్తున్నారని పలువురు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు.

### పత్రికలలో కథలను వచ్చిన స్పందించని అధికారులు

మద్యం మాఫియా పై ఫిర్యాదు చేస్తే విచారణ చేపడతామని ప్రకంబాలు పలికే ఎక్స్ఎన్ శాఖ అధికారులు దుమ్ముగూడెంలో జరుగుతున్న మధ్య మాఫియా పై సామాజిక మాధ్యమాలలో పత్రికలలో కథనాలు వచ్చిన స్పందించకపోవడం విడ్డూరంగా ఉంది. గల్లి గల్లి లో బెల్ట్ షాపు నిర్వహిస్తూ శాంతిభద్రతలకు విగాథం కలిగిస్తున్న పోలీస్ శాఖ కూడా చూసి చూడనట్టు వివరించడంతో మద్యం మాఫియా హద్దు అదుపు లేకుండా పెట్రేగిపోతుంది. ఎక్సైజ్ శాఖ నిర్లక్ష్యం వీడకుంటే పెద్ద ఎత్తున ఉద్యమించేందుకు పలు ప్రజాసంఘాలు సిద్ధమవుతున్నాయని తెలుస్తుంది. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ మత్తు నిద్ర వదిలి మద్యం మాఫియా బెల్టు తీస్తారా లేదా అన్నది వేచి చూడాల్సింది

## ఎడ్లబండి ని ఢీ కొట్టిన ద్విచక్ర వాహనం ..

- ఒకరు మృతి.. ఇద్దరికీ తీవ్రగాయాలు..
- క్షతగాత్రులను ఆసుపత్రికి తరలింపు..

**జమ్మికుంట మే 07 ప్రజాతీర్పు**



కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల శివారులోని జగ్గయ్యపల్లి - వల్భాపూర్ గ్రామాల మధ్య గురువారం రాత్రి 8.30 గంటల ప్రాంతంలో వీణవంక వైపు నుండి జమ్మికుంట వైపు వస్తున్న దారిలో వల్భాపూర్ సమీపాన ఇదే గ్రామానికి చెందిన శీలం శ్రీనివాస్ రెడ్డి అనే రైతు తన వ్యవసాయ భావి నుండి ఎడ్లబండిని తీసుకొని వస్తుండగా, అతివేగంగా వచ్చిన ద్విచక్ర వాహనం ఎడ్లబండిని ఢీ కొట్టడంతో స్పాట్ లోనే మైసా సురేందర్ (45)మృతి చెందగా, వాహనంపై ఉన్న మరో ఇద్దరు మారపెల్లి దేవేందర్, ఆయన కుమారుడు శ్రీవాత్సవ్ ఇరువురికి తీవ్ర గాయాలు కావడంతో గ్రామస్థులు క్షతగాత్రులను హుటాహుటిన జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జరిగిన సంఘటనపై వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు, క్షతగాత్రులను జమ్మికుంటకు చెందిన వారే కావడంతో పట్టణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



## మాసాయిపేట్ మండల కేంద్రంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు"

**( వంజరపు ఎల్లం ప్రజా తీర్పు ప్రతినిధి మాసాయిపేట్ ) మే 7**

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం మాసాయిపేట మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వావిద్యాలం వారి ఆధ్వర్యంలో జరుగుతున్న "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం మాసాయిపేట మరియు రామంతపూర్ గ్రామాలలో నిర్వహించడం జరిగింది. డాక్టర్ బాలాజీ నాయక్ , రాజేంధర్,శ్రావణ్, సుజాత, మాట్లాడుతూ పంటలలో రసాయన ఎరువుల వినియోగం తగ్గించి జీవ ఎరువులు వాడకం గూర్చి వివరించడం జరిగింది. వాన కాలంలో సన్న రకాల సాగు చేయాలని సూచించ నైనది . పంట మార్పిడి చేయడం వల్ల భూసారం మెరుగు పడుతుందని ,నెల ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. , నీటి ఆదా చేయడం గూర్చి వరి పంటలో చీడ పీడల .మరియు డిజిటల్ వ్యవసాయం , డ్రోన్ , రోబో వినియోగం గురించి మరియు ఏ ఇ విద్యుత్ శాఖ వారు పి.యం., కుసుమ్ ,సోలార్ పంపు సెట్లు వాడకం గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాసాయిపేట గ్రామ సర్పంచ్ క్రిష్ణ రెడ్డి , రామంతపూర్ సర్పంచి సౌందర్య రఘుపతి , ఉప సర్పంచ్ వెంకటేశం,గ్రాూజా డైరెక్టర్స్ నర్సింలు , శ్రీనివాస్ వ్యవసాయ అధికారి కవిత , ఏ ఈ ఓ రజిత, మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## బికినీ వేసుకోమని ఫోర్స్ చేశాడు.. 19ఏళ్ల వయసులోనే క్యాస్టింగ్ కౌచ్ బారిన పడ్డాను

మదాలస శర్మ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. బాలీవుడ్ ప్రముఖ నటుడు మిథున్ చక్రవర్తి కోడలు ఈ చిన్నది. ఈ అందాల భామ చిత్ర పరిశ్రమలో తనకెదురైన క్యాస్టింగ్ కౌచ్ అనుభవాల గురించి ఇటీవల ఒక ఇంటర్వ్యూలో కొన్ని కీలక వ్యాఖ్యలు చేసింది. తన కెరీర్ ఆరంభంలో కొందరు వ్యక్తులు తనను ఇబ్బంది పెట్టేలా ప్రవర్తించారని మదాలస శర్మ తెలిపింది. తనకు 19ఏళ్ల వయసులో ఓ చేదు అనుభవం ఎదురైందని తెలిపింది. కథ వినడానికి వెళ్ళినప్పుడు లేదా మీటింగ్స్ సమయంలో కొందరు పరోక్షంగా తప్పుడు సంకేతాలు పంపేవారని తెలిపింది మదాలస శర్మ. అలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు మనం ఎలా స్పందిస్తాం అనేదే ముఖ్యం అని మదాలస స్పష్టం చేసింది. ఓ దర్శకుడు సినిమాలో బికినీ వేసుకోవాల్సి ఉంటుందని.. అది నువ్వు వేసుకుంటావో లేదో నాకు ఇప్పుడే, ఇక్కడే నా కళ్ళముందే వేసుకుని చూపించు అని అన్నాడు. అతను అలా అడిగే సరికే షాక్ అయ్యా..! అయితే అక్కడి నుంచి తెలివిగా ఎస్కేప్ అయ్యా అని తెలిపింది.



## బి ఆర్ స్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై బీజేపీ శ్రేణుల దాడిని ఖండించిన ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి) మే 07**



ఇల్లందు :కరీంనగర్ లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంపై ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తున్న. బి ఆర్ స్ పార్టీ ప్రజాప్రతినిధులపై బీజేపీ పార్టీ కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అనుచరులు దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి ముప్పు అని ఇల్లందు మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంఛార్జ్ శ్రీమతి. బానోత్ హరిప్రియ నాయక్ మండిపడ్డారు. అనునిత్యం ప్రజల సమస్యల పట్ల పోరాడుతున్న మా భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పట్ల బాధ్యతాయుతమైన కేంద్ర మంత్రి పదవిలో ఉన్న బండి సంజయ్ చేసిన తప్పుడు ఆరోపణలను ఖండించిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై కేంద్ర మంత్రి బండి సంజయ్ అనుచరులు వీధి రౌడీల్లాగా విధ్వంసాన్ని సృష్టిస్తూ భయానక వాతావరణ కల్పిస్తూ కరీంనగర్ ఎమ్మెల్యే కార్యాలయం పై దాడి చేయడం అనేది సిగ్గుచేటు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మరియు కేంద్రంలో అధికారంలో ఉన్నవారే హింసను ప్రోత్సహించడం, పోలీసులు మౌనం వహించడం ఆశ్చర్యాన్ని కలిగించడమే కాక పోలీసుల సమక్షంలోనే దాడులు జరగడం చూస్తుంటే రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఏ విధంగా పనిచేస్తుందనేది తెలుస్తుందని హోం మంత్రి లేకనే రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపుతప్పుతున్నాయని ఇటువంటి అల్లరి మూకల దాడులు ఎక్కువ అవుతున్నాయని మండిపడ్డారు.మా నాయకులపై ఎన్ని కుట్రలు చేసినా,ఎన్ని దాడులు చేసినా బి ఆర్ స్ పార్టీ వెనుకడుగు వేయదని, ప్రభుత్వ వైఫల్యాల పట్ల, ప్రజల సంక్షేమం కోసం మా పోరాటం నిరంతరం కొనసాగుతూనే ఉంటుందని హెచ్చరించారు. రాష్ట్ర ప్రజలు అన్ని నిష్ఠంగా గమనిస్తున్నారని ఇటువంటి విధ్వంస అరాచక రాజకీయ వ్యవస్థకు బుద్ధి చెప్పే సమయం దగ్గర్లోనే ఉందని హెచ్చరించారు.

## తెలంగాణలో గాడి తప్పిన పరిపాలన

- శాంతిభద్రతలకు విఘాతం
- మంత్రుల వ్యాఖ్యలచే సనాతన ధర్మానికి ముప్పు
- ప్రజా సమస్యలపై పరిజ్ఞానం లేని వారికి పదవులా....?
- వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి), మే 07 :**



తెలంగాణ రాష్టంలో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని, సాక్షాత్తు రాష్ట్ర మంత్రుల వ్యాఖ్యలచే సనాతన ధర్మం అంతరించిపోయే ప్రమాదం ఉందని, రాష్ట్రంలో రౌడీలేదే రాజ్యాధికారమని, రాష్ట్రంలో రైతును కాపాడే నాథుడే కరువయ్యాడని జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ ఓ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పత్తిపాక వెంకటేష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల చేత ఎన్నుకోబడిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి హోదాలో ఉన్న కొండ సురేఖ సనాతన ధర్మాన్ని కించపరుస్తూ, హిందువుల మనోభావాలు దెబ్బ తినే విధంగా " జైశ్రీరామ్ " అంటే నిధులొస్తాయా అని వ్యాఖ్యానించడం అత్యంత హేయనీయమని ఆరోపించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ డ్రగ్స్ విషయంలో బిఆర్ఎస్ నేత కేటీఆర్ ను ఉద్దేశించి మాట్లాడడం సరి కాదని పేర్కొన్నారు. అలాగే గురువారం కరీంనగర్ లో బిఆర్ఎస్ కార్యాలయం పై బిజెపి కార్యకర్తలు వీధి రౌడీల్లా దాడి చేసి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కారు ధ్వంసం చేయడం బిజెపి పార్టీ సిద్ధాంతాలకు నిదర్శనమని, ఇది ముమ్మాటికి శాంతిభద్రతలకు విఘాథం కరిగించే చర్యలో భాగమేనని ఈ దాడిని బిఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో దాన్యం ఆరబోసి రోజులు గడుస్తున్న ధాన్యం తూకం వేయడం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సారించకుండా ఢిల్లీ పర్యటనలకు, పార్టీ కార్యకర్తలకు కార్పొరేట్ పదవులు అప్పగించే పనిలో నిమగ్నమవడం అత్యంత శోచనీయమని తెలిపారు. ప్రజా సమస్యలపై అవగాహన లేనివారు అందలమెక్కి మంత్రి స్థాయిలో ఉండి కనీసం మానవీయత విలువలు లేకుండా ప్రవర్తిస్తున్నారని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కరీంనగర్ లో బిఆర్ఎస్ కార్యాలయం పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించి, శాంతి భద్రతలను పరిరక్షించాలని అలాగే దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను వెంటనే బర్తరఫ్ చేయాలని, అకాల వర్షాలు సంభవించే ప్రమాదం ఉందని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూకంలో ఎలాంటి కటింగ్ లేకుండా కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని పత్తిపాక వెంకటేష్ డిమాండ్ చేశారు.



## 16వ వార్డులో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి) మే 07**

ఇల్లందు :శాసనసభ్యులు కోరం కనకయ్య ఆదేశాల మేరకు, మున్సిపల్ చైర్మన్ శ్రీమతి దొడ్డ కిరణ్ మిత్ర ఆధ్వర్యంలో గురువారం ఇల్లందు మున్సిపాలిటీ కార్యాలయంలో ఇందిరమ్మ పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. 16వ వార్డుకు చెందిన లబ్ధిదారులకు మున్సిపల్ కౌన్సిలర్ శ్రీమతి ఉల్లింగ విజయలక్ష్మి చైర్మన్ శ్రీమతి దొడ్డ కిరణ్ మిత్ర తో కలిసి పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అర్హులకు అందించడమే తమ లక్ష్యమని అన్నారు. నిరుపేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మన 16వ వార్డుకే 16 ఇళ్లు మంజూరు కాగా, అవన్నీ ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్నాయని వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో ఒక్క ఇల్లు కూడా మంజూరు కాలేదని ఆమె గుర్తు చేశారు. 16వ వార్డుకు ఇళ్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే రెండో విడతలో కూడా 16వ వార్డుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె ఎమ్మెల్యే మరియు చైర్మన్ ను కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, వైస్ చైర్మన్ పెండ్యాల రాజు,కౌన్సిలర్లు, వార్డు ఆఫీసర్ సందీప్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020